Reg. No. 1113. 316040 విడిపత్రిక అణ్ణన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS. THURSDAY, 13-4-1944 No. 11

ఇంఫాల్ రంగంలో మార్పులేదు

కొహిమా ఈశాన్యాన శత్రువత్తిడి హెచ్చింది

మోగాంగ్ లోయలో జనరల్ స్టిల్‌వెల్ సేనల పురోగమనము

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11:

అన్నియ ఆసియా కమాండు కార్యాలయంనందున్న అసోసియేటెడ్ ప్రెస్ ప్రత్యేకవిలేఖరి ఇల్లా గ్రాస్తున్నాడు:—

ఇంఫాల్ పరిస్థితులు రెండురోజులుగ యథా పూర్వంగానే వున్నాయి. వూరు చుట్టుప్రక్కల కొండల్లో మోహరించిన శత్రువు గస్తీ చర్యలకు మాత్రం క్రిందికి దిగివస్తు న్నాడు. మిత్ర గస్తీ సేనలు వట్టుకు కూర్చున్నవాళ్లు కూర్చున్నట్లుగనే శత్రు సైనికుల స్థర్థభామాని కంపుతున్నాయి. మన సేనల పక్క చచ్చిపడుగల ముహూర్తం దరికి వస్తోంది. ఇంఫాల్‌ను విడచిపోయి శత్రువు సాధించగల మహాకార్యం ఏమీ వుండబోదు.

కొహిమాపై శత్రు వత్తిడి హెచ్చిందని నేటి మిత్రప్రకటన విదితంచేస్తోంది. దాన్ని బట్టిచూస్తే ఇదివరకు వచ్చిన అపజయాలకు బెరచి శత్రువు మళ్లీ చేత్తు కనిపించకపోగా కొహిమా కథ పూర్తిగా కనుక్కోటానికే ప్రబల సన్నాహాలు చేస్తున్నట్లు కనిపిస్తుంది. కొహిమాకు వాయవ్యాన మన గస్తీసేనలకు శత్రుసేనలకు ఘర్షణలు జరుగుచున్నట్లు విదవచ్చింది.

బర్మాలో మిత్రపురోగమనం మందగించింది

మోగాంగ్ లోయ, ఏప్రిలు 10:

అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి గోపాలన్ యీ క్రింది విశేషాలు వివరిస్తున్నాడు:— (2-వ పేజీ)

జనరలు స్టిల్‌వెల్

జపాన్ దాడిని బ్రిటిష్‌సేనలు ప్రతిఘటించగలవు

సింగపూర్‌లో శత్రునౌకలు: కలనల్ నాక్స్ ప్రకటన

భారతదేశ దండయాత్రపై అమెరికన్ వ్యాఖ్యలు

వాషింగ్టను, ఏప్రిలు 11:

అమెరికా నౌకాశాఖ కార్యదర్శి కర్నల్ నాక్స్ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఇల్లా చెప్పాడు:—ఇంఫాల్ వద్ద శత్రు వ్యూహాన్ని బ్రిటిషు సేనలు అడ్డుకోలేక పోవు. శత్రు విజృంభణగూడా ఏమంత తీవ్రంగా వున్నదనకోను. అక్కడ కేంద్రీకరించబడిన శత్రు బలగం గూడా గొప్పదిగాదు. వారిపై చమడచుడానికి బ్రిటిషుసేనలు బయలువెడలినవి వారటు దెబ్బతీయులేరని శంకించ పనిలేదు.

సింగపూరులో శత్రు నౌకాబలము

సింగపూరులో శత్రునౌకాబల సమీకరణ జరిగిన వార్తలు మాకు వచ్చినవిగాని మాకు తెలిసినంతవరకు అవి అక్కడినుండి వెళ్లిపోయిన పని చెప్పగలము.

భయపడవలసిన లేదు

చుంకింగ్, ఏప్రిలు 11:

ప్రచారశాఖామంత్రి లియాంగ్ గారిల్లా చెప్పారు:—

బర్మాలోనూ, ఇండియాలోనూ మిత్రసేనల ప్రతిఘటన విషయమై భయపడవలసిన పనిలేదు. మణిపూరులో జపాను వుద్ధృతం విఫలంగాక తప్పదు.

ఇంఫాల్‌ను ఎల్లాయినా రక్షించి తీరాలని లాకుంగ్‌పాల్ అనే పత్రిక వ్రాస్తోంది.

ముగ్గురు తపాలా ఉద్యోగులకు శిక్షలు

కరాచీ, ఏప్రిల్ 11:

విదేశములకు పోయే విమానటపాలు ఉత్తరములవీ, ఇతర ఉత్తరములవీ ముద్రపడని తపాలాబిళ్లలను తీసి అమ్ముచున్నారనే నేరమునకు 3 సంవత్సరముల నుండి 7 సంవత్సరముల కఠినశిక్ష ముగ్గురుతపాలా ఉద్యోగులకు విధింపబడెను. కొన్ని వేల రూపాయిల బిళ్లలు పట్టుబడెను.

ఈ నేరములో ఒక పోలీసు కాని స్టేబులు కూడా ఉండెను. అతను నిర్బంధంలో ఉండగానే గొంతు కరిపోసుకొని మరణించెను. అ. ప్రె.

శత్రువుకు ప్రయోజనకార్య మొనర్చెనని శిక్ష

బొంబాయి, ఏప్రిల్ 11:

ఫ్రాన్సిస్ డిసౌజా అనే అతను కరాచీ నుండి బొంబాయికి ఓడమీద ప్రయాణం చేయుచుండెను. భలానిరోజున భలాని ఓడమీద వస్తున్నానని బొంబాయి మిత్రునికి తంతివార్త పంపెను. ఓడలగురించి శత్రువుకు ఉపయోగమైన చర్య చేసెనను నేరమునకు ఇతను బొంబాయిలోగానే అరెస్టుచేయబడెను. చీఫు ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుగారు ఇతనికి రు. 250 జరిమానా లేక ఒకనెల కఠినశిక్ష విధించెను. అ. ప్రె.

శాంతిసభకు నేను పోను

రూజ్‌వెల్టు సతి ప్రకటన

వాషింగ్‌టన్, ఏప్రిల్ 8:

శాంతి సమావేశమునకు తాను ప్రతినిధిగా వెళ్ళదలచ లేదనీ, మదాంచాంగ్ కైషేక్, ఎలిజబత్ రాణి, మాలటవ్ పతిగార్లు ప్రతినిధులుగా ఉండవలెనని తా నిదివరలో సూచించియుంటినని రూజ్‌వెల్ట్ సతి, ఎలినాల్ రూజ్‌వెల్టు గారు నేడు పత్రికా ప్రతినిధుల సభలో తెలియజేసినారు. ఇప్పటికే తనకు 60 సంవత్సరాలున్నాయనీ, శాంతిసమావేశానికి, పోవడానికి అవసరమైన అనుభవాన్ని సంపాదింపలేమనీ చెప్పినారు.

"ఆ సమావేశంలో తాను చెప్పదల్చుకున్న విషయం లేమైనావుంటే, ఎవరైనా యువకులకు తోడ్పడతాను" అని కూడా రూజ్‌వెల్టుసతి చెప్పింది.

తాను పరిజ్ఞానాన్నీ, అనుభవాన్నీ సంపాదించినప్పటికీ, ఏమీ బాధ్యత లేకుండా తిరిగినందువల్ల శాంతి సమావేశానికి తగివుండలేదని అంటున్నారు. శాంతి సమావేశానికి హాజరయ్యే స్త్రీ ప్రతినిధికి మాత్రం విషయపరిజ్ఞానం గల విదుషీమణుల గుంపు, సహాయం వుండాలని సూచించారు.

'బంగారం' దొంగలు

వర్తక వేషధారులైన దోపిడిగాండ్రు

సంయుక్త రాష్ట్రములో అతి సాహసమైన చోరీ

లక్నో, ఏప్రిల్ 11:

గోండాజిల్లా కోలెనల్ గంజి నుండి వచ్చిన వార్త ఇలా ఉన్నది. దోపిడిగాండ్రు 2 రివాల్వర్లు, తుపాకులను పుచ్చుకొని వర్తకుల మని, బంగారం కొనవచ్చామని ఒక వ్యాపారస్థుని ఇంటికి వెళ్ళిరి. వ్యాపారస్థుడు ఇనుపపెట్టెను తెరవగానే దొంగలలో ఒకడు, మెదిలితే చంపేస్తానని రివాల్వరు చూపెట్టెను. ఇంట్లో మిగిలినవారు పెట్టెలో ఉన్న బంగారాన్ని నగదును మూటగట్టిరి. కేకవేస్తే కాల్చి చంపుతామని బెదరించి పోయిరి.

రైల్వేలైను వెంట కొంతమంది యువకులు జాల్వాపైపుకు చకచకా పోవటం చూచామని సుగ్గుబండి గార్డు చెప్పటంవల్ల పోలీసువారు జాల్వాకి చల్లారుగాని ఆచూకీ దొరకలేదు.

తరువాత గోగ్రా అనే రైలుస్టేషనులో దోపిడిగాండ్రలో ఒకడు టిక్కెట్టు కోసం టిక్కెట్టులిచ్చే గదిలోకిపోయాడు. స్టేషను మాస్టరు అనుమానించి అతన్ని పట్టుకోబోగా, పెనగులాడుతూ రైలుమాస్టరును గదిబయటికి లాగుకొని వచ్చాడు. ఇంతలో పోలీసు కానిస్టేబులు ఒకడు మాస్టరు సహాయానికి వచ్చాడు. కాని, కానిస్టేబిలును, మాస్టరును భయపెట్టటానికి తిమ్మి దొంగలు గాలిలోకి రివాల్వరును పేల్చారు. అక్కడినుంచి గోగ్రానదివైపుకి, పరుగు తీసి దింగౌమాలంగా దాని దాటిపోయారు. పోలీసువారు వీరిని వెంబడిస్తున్నారు. అ. ప్రె.

బీదుతగువులో ముగ్గురికి మరణం

నాకాపాలి, ఏప్రిలు 9:

మైజీచారా అనే గ్రామంలో పల్చిక బీదు 'ఎవరిది?' అనే తగువు ఏర్పడి గ్రామంలోవున్న రెండుపార్టీలకు ఈ 1 న దెబ్బలాట వచ్చింది. ముగ్గురు మరణించినట్లును తెలియవచ్చినది. అద్దరికివాలు ఇంతేమట్టుకు కనబడలేదు.

14 లక్షల విలువ బంగారం

దొంగచాటుగా మధ్య ప్రాచ్యానికి తీసికొనిపోవ యత్నం

బొంబాయి, ఏప్రిల్ 11:

కస్టమ్సువారి కనుగప్పి ఈ దేశమునుండి మధ్యప్రాచ్య దేశములకు 14 లక్షల రూపాయల విలువగల బంగారాన్ని తీసికొని పోవలెనను కొందరి అరబ్బుల ప్రయత్నము విఫలమై పట్టుబడిరి.

ఇలాంటి దేదో జరుగబోతున్నదని వాసనబట్టి బొంబాయి కస్టమ్సు సహాయ కలెక్టరు పోర్టులోఉన్న అరబ్బు పడవలను పెరుకమనిరి. నాలుగు రోజులు వెతికినతరువాత 28 పేలు సవరనులు మరికొన్ని నగలు దొంకెను. వీటిలో ఒక రివాల్వరు కొన్నిలుపాకిసుండ్లు దొరికెను. సవరనులు 50 గా చేర్చి గుడ్డసంచులలో పొదిగి రబ్బరుగొట్టాల దాచారు. ఈ గొట్టాలను వంటికి తగిలించుకొని పోవచ్చును. బొంబాయి ఫిరమీద మధ్యప్రాచ్యంలో సవరను ఒక్కటికి 20 రూపాయల లాభం వస్తుంది. అ. ప్రె.

ప్రయాణీకుని మరణము

పూనా, ఏప్రిల్ 11:

బొంబాయినుండి పూనాకు రైలుపోవుచుండెను. లోనావాలా మలావలి మధ్య యెరుదుసుండా మరొక రైలు ప్రక్కరైలుమీద వచ్చుచుండెను. మొదటి రైలు తలుపు తెరచి ఉండటంవల్ల అది అవతలి రైలులోని ప్రయాణీకుల కిటికీల లోని చేతులను భుజాలను రాచుకొని, 18 మంది గాయపడి ఒకడు మరణించెను. అ. ప్రె.

దోమటతినే చేప

హైదరాబాదు, ఏప్రిలు 11:

దోమల గుడ్లను తినే చేప ఒక దానిని నిజాము ప్రభుత్వ చేపల శాఖవారు చూచారు. ఈ చేపలను ఏ.ఆర్. పి. నీటి గుంటలలో వేసిచూచారు. ఫలితం బాగా ఉన్నది.

యుద్ధానంతరం భారత పారిశ్రామికాభివృద్ధి

భారత పారిశ్రామికుల ప్రణాళిక

అమెరికన్ పత్రికల ప్రశంసావ్యాఖ్యలు

వాషింగ్టను, ఏప్రిలు 11:

'బొంబాయి ప్లాను' విషయమై బాల్టిమోరుసన్, వాషింగ్టను స్టెమ్సు హెరాల్డు పత్రికలు రెండును నేడు వ్యాఖ్యలు గావించుటచేత యుద్ధానంతర భారత పారిశ్రామికాభివృద్ధి విషయమై అమెరికా యెంత శ్రద్ధవహించుచున్నదో విశదమగుచున్నది.

బాల్టిమూరుసన్ పత్రిక సంపాదకీయములో ఈ క్రింది విధముగా వ్రాయుచున్నది:—

యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమము బ్రిటను అమెరికాలలో యెంతి ప్రజాభిమానము పొందియున్నదో భారతదేశములోగూడ అంత ప్రజాభిమానము పొందియున్నది. అత్యంత విశాలమైన ఆ దేశముయొక్క విస్తీర్ణమునకు, మిన్నంటుచున్న జనాభాకు ప్లానుయెంతయు అనుగుణముగా నున్నది. ప్లానును తయారుచేసినవారు మహత్తరమైన కార్యములను సాధింప దలచుచున్నారు. యుద్ధానంతరము భారతదేశము గొప్ప కార్యక్రమమునకు ద్రవ్య మొసంగగల స్థితిలో నుండునని యిప్పుడు స్పష్టమైనది. ఇతరులకు బాకీపడియుండిన అమెరికాను గతయుద్ధం ఇతరులే తనకు బాకీపడ్డ దేశముగా నెట్లు మార్చివేసెనో ఈ యుద్ధము భారతదేశము నట్లు మార్చివేసెను. ఇతరులకు, ముఖ్యంగా బ్రిటను అమెరికాలకు బాకీపడ్డ దేశముగాగాక, ఇతరులేతనకు బాకీపడియున్న దేశముగా భారతదేశము ప్రపంచ మార్కెట్లలోనికి ప్రవేశింప వీలగును. భారీగా కొనుగోళ్లు చేయుటకు వీలగు మారకపు నిలవలు భారతదేశమునకు వుండును. యుద్ధావసరములవల్ల బ్రిటను 2600 మిలియను పౌండ్ల ఋణమును తీర్చవలసి వచ్చినను యింకను తీర్చవలసినది యుండుటచేత బ్రిటను యిప్పుడు భారతదేశమునకు బాకీపడియున్నది. నిపుణులగువారు తక్కువ నంచుట భవిష్యదభివృద్ధికి గొప్ప ఆటంకముగా కనబడుచున్నది. ఐనను ఈ విషయమునగూడ చాల అభివృద్ధి కలిగినది. ఇతర శాఖలయందువలె కార్మికశాఖయందుగూడ అభివృద్ధి చేయదగిన అవకాశ మెంతేని కలదు.

వాషింగ్టను టైమ్సు హెరాల్డు

భారతదేశముతో వాణిజ్యము అను శీర్షికను వాషింగ్టను హెరాల్డుటైమ్సు పత్రికలో ఒక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

యుద్ధమునకు పూర్వము జర్మనీ జపానులు రెండు అమెరికాకంటె భారతదేశమునకు ఎక్కువ సరుకు అమ్మెను. యుద్ధానంతరము కొన్ని సంవత్సరముల వరకు జర్మనీ, జపానులు రెండు ప్రపంచ మార్కెట్లలో ప్రవేశింపజాలవు. బ్రిటిషు సామ్రాజ్యము భారతదేశముతో యిప్పటికంటె యెక్కువ వాణిజ్యము చేయుట కష్టమగును. ఎందువల్ల నగనా, ఎక్కువగా ఎగుమతులు చేయ బూనుకొనుటకు పూర్వము బ్రిటిషువారు గొప్ప పునర్నిర్మాణ కార్యక్రమమును కొనసాగింపవలసి యున్నారు. భారత దేశములో రాజకీయ సంబంధమగు క్లిష్ట సమస్యను గూడ వారు పరిష్కరింపవలసియున్నది. ఈ రెండు చిక్కులు మనకులేవు. రాజకీయముగా మనకుండి భారతదేశమున కెట్టి భయములేదు. ఈ వాణిజ్యాభివృద్ధి నిష్కేవలము బహుమానముగా మన మంగీకరింపము. భారతదేశముతో వాణిజ్యమును పెంపొందించుటకై ప్లానులు ప్రారంభించుటకు యిది మంచిసమయము. మనకంటె బ్రిటిషువారికి అధిక్యత కలుగవరకు మనము వేచియుండకూడదు. జర్మనీ జపానులు చేయుచుండిన కృత్యమును హస్తగతము గావించుకొనుటకు కుశాగ్రబుద్ధులగు సోవియటు కమిసార్లు ప్రయత్నించుచున్నారు.

రాయిటర్.

కానూరు ప్రాజెక్టుస్కీం రద్దు?

ప్రభుత్వానికి చీఫ్‌ఇంజనీరుగారి నిపార్సుఫలితం

(స్వకీయ విలేఖరి)

నిడదవోలు, ఏప్రిల్ 11:

కొవ్వూరు, తణుకు తాలూకాలలోని పెండ్యాల, కానూరు ప్రాజెక్టుస్కీములు కొన్ని నెలలక్రితము "అధికారోత్పత్తి" స్కీముక్రింద ప్రభుత్వమువారిచే శాంక్షను చేయబడి, ఆ స్కీములనమలుపరచు నుద్దేశముతో స్పెషలుసిబ్బంది మొదట్లో చురుకుగా పనిచేయ నారంభించిరి. కాని యిప్పుడు ఆ రెండు స్కీములన్నూ చీఫ్ యింజనీరుగారిచే ప్రభుత్వమువారికి రద్దు చేయించవలసినదిగా శిఫార్సు చేయబడ్డట్లు రూఢిగా తెలియవచ్చినది.

కానూరు ప్రాజెక్టుస్కీముక్రింద 3 వేల అయిదువందల ఎకరములున్నూ, పెండ్యాల పంపింగు ప్రాజెక్టు స్కీముక్రింద ఏడు వేల అయిదువందల ఎకరములున్నూ "అధికారోత్పత్తి" స్కీముక్రింద సాగుచేయుటకు ఈపై రెండు స్కీములున్నూ తయారైనవి. కానూరు ప్రాజెక్టు స్కీముక్రింద సుమారు ఆరులక్షల రూపాయలు ఎస్టిమేటు కాబడియున్నది.

కాకినాడలో 'కర్ఫ్యూ' సభ

కొజవాడ, ఏప్రిలు 11:—ఆంధ్రజిల్లాలలో ఏర్పడిన కర్ఫ్యూలు, శాంతి కరువు పరిస్థితుల విచారించుటకు ఆంధ్రజిల్లాల కలెక్టరుల సమావేశమును శ్రీ కొంతి రామమూర్తిగారు 14 వ తేదీన కాకినాడలో జరిపింతురనియు ఆ సమావేశమునకు ఆంధ్రదేశంలోని అటవీ కన్సర్వేటరులందరూ హాజరు కావలసిందని కోరబడినట్లునూ తెలియుచున్నది.

శత్రునౌకాబలం

ఆస్ట్రేలియామంత్రి హెచ్చరిక

మెల్బోర్న్, ఏప్రిలు 11:

జపాన్ సైన్యబలంలో 5 వ వంతు మాత్రమే యిప్పటికి రంగంలోకి వచ్చిందనీ, జపానునౌకాబలం సర్వం యింకా అట్లనే వున్నదనీ ఆస్ట్రేలియా సైన్యశాఖా మంత్రి ఫోర్డు నేడు హెచ్చరికచేసెను.

రష్యన్ విమానాలు ఒడెస్సారంగంలో ప్రచండదాడులను సాగించి విజయాన్ని సాధించినవి

క్రిమియాలో రష్యన్ విజయదుందుభి

కెర్చ్‌ను సోవియట్‌సేనలు ఆక్రమించినవి

సెబాస్టపూల్ నౌకాశ్రయానికి ప్రమాదము

మాస్కో, ఏప్రిల్ 11:

కెర్చ్ సోవియట్‌వశమైనదని మార్షల్ స్టాలిన్ నేడు ప్రకటించెను.

క్రిమియాలో అతిముఖ్యమైన రైల్వే జంక్షన్ డ్జీంకాయ్ కూడా రష్యనులవశమైనదని స్టాలిన్ అంతకుముందు ఒక ప్రకటనలో తెలియజేసెను. డ్జీంకాయ్‌నుండి నైరృతిగా సెబాస్టపోల్‌వరకు నేరుగా రైలుమార్గం వున్నది.

క్రిమియా తూర్పుకొస్తాలో కెర్చ్ ఉనికి. అది తిమ వశమైన తర్వాత పశ్చిమంగా దాదాపు 20 మైళ్లు రష్యన్ దళములు పురోగమించినవి.

పాస్కాని చేజిక్కింది

రుమేనియాప్రాంతంలో పాస్కాని రైల్వేస్టేషన్, పట్టణం సోవియట్ సైన్యవశమైంది. జస్సీనుండి పాస్కానివరకు 40 మైళ్లు.

పోలండు ప్రాంతంలో టిరాస్‌పోల్ పట్టణాన్ని రష్యనులు ముట్టడించిరి. పట్టణం చెలరేగిన సంఘర్షణలు కొన్ని జరిగినవి. ఆదివారం రాత్రి లోవ్ నగరంపై సోవియట్ విమానాలు దాడి జరిపినవి.

పాస్కానీ తమకు చేజిక్కడంవల్ల రష్యనులకు చాల అనుకూలం కలిగింది. ఈ జంక్షన్‌నుంచి రుమేనియాలో పోలెస్టీ (చమురుగనుల ప్రాంతం), బుకారెస్టు నగరాలనకు రైలుమార్గాలున్నవి.

స్కాలావద్ద శత్రు ఉద్ధృతి

స్కాలాకు పడమటగా శత్రు ఎరుగు దాడులను రష్యనులు నిరోధించిరి దానికి నైరృతిగా టార్నోపోల్ వద్దకాన 40 మైళ్లలోని ఖుర్కోవ్ పట్టణం తిరిగి ఆర్మ (2-వ పేజీ చూడుడు)



చరకాశ్రమం

92, ఆగ్రహారం : : గుంటూరు

సమ్రక్షణమైన గుణవంతములైన సమస్త ఆయుర్వేద ఔషధములు దొరకును. అన్నిచోట్ల ఏజంట్లు కావలయును.

DIAMOND READY DYERS
Dye your clothes at home at cheap cost in eleven facts and shining colours. Sold every where. Agents wanted at all important towns.
DIAMOND SOAP CO. Bombay No 4

మినర్వా పెయింటింగు స్టోర్సు అండ్ వర్క్సు

పార్కు-రోడు బెజవాడ.

మా వద్ద ఆయిల్ పెయింట్సు ఎనామిల్ పెయింట్సు డిస్టంబర్సు ఆర్టు మెటీరియల్స్ యింక అన్నిరకముల పెయింట్సు సరసమైన వరలకు విక్రయించబడును. అన్నిరకముల పెయింటింగు వర్క్సు అందముగా తయారు చేసి యివ్వబడును.

Proprietor :
B. K. PATRUDU,
(Artist)
Minerva Painting Stores & Works,
Park Road, Bezwada.

రిపర్టోరియల్ పీట్ (ఆంగ్లము)
వెల రు. 0-4-0.

హోమెయోపతి వైద్యశాస్త్రము
తెలుగున తేటతెల్లముగ వ్రాయబడినది.
వెల రు 1-0-0.

సూప్టలర్ సూక్ష్మవైద్యము
1-వ భాగము పంద్రెండు లవణములతో అన్ని వ్యాధులకును చికిత్సచేయవచ్చును. వెల రు 1/-
రచయిత -మల్యాల శ్రీ మాధవరావుగారు, బి ఏ., డిప్లొమా ఇన్ హోమియోపతి సంబంధము గల వ్యాధులకు అద్భుతకరమగు చికిత్స.

హోమెయోపతి మెడికల్ హాల్,
పిఠాపురము. (తూర్పుగోదావరి)

ఉచితము
గాఢంగా నిద్ర పట్టుటకు
అద్భుతమైన శాస్త్రీయ పరిశోధన

మా "వెస్టన్" వాసన చూచినచో గాఢంగా నిద్రపట్టుతుంది. రెండుగంటలవరకు మెలకువరాదు. రెండుగంటలలోపుగా మేలుకోవాలంటే "యాక్షన్"ను వాసన చూపాలి. ఇది హాని చేయదు.

"వెస్టన్", "యాక్షన్" కొనువారికి అందమైన యువతుల ఆర్టుఫోటోల సెట్టు పంపబడును. వెస్టన్ సీసా రూ. 2-15-0, యాక్షన్ రూ. 2-15-0. పోస్టేజి వేరు. 3 (2-69)

AMERICAN MAGIC HOUSE,
(A. P.) Halqa No. 22, Amritsar.

రు. 200,000 సంపాదించెను
అత్యద్భుత పరిశోధన
చిత్రమైన ఉంగరము

నహాట్ జిల్లా మేజస్ట్రేటు శ్రీ జె. డి. పూత్రగారిచే ఎక్కువగా కొనియాడబడినది.

విచిత్రమైన మానసిక శక్తి ప్రభావమున ఈ ఉంగరము తయారుచేయబడినది. దీనివలన ఎక్కువ చిత్రమైన పనులు నెరవేరును. దీనిని ధరించినవారికి ఎంతటి దుస్వాధ్యమైన వస్తువైనను లభించును. వివిధ రకముల రోగములు, అపాయముల వారినుండి కాపాడును. గ్రహదోషముండదు. ఎంతటి కఠిన హృదయులైనను ఆడవారు గాని, మగవారు గాని దానిసలగుదురు. కోర్టు వ్యవహారము, ప్రణయము, ధనార్జన మున్నగు కార్యములలో జయము చేకూరును. అది ఇది యనినేమి అంగరక్షగనివలె పని చేయును. ఒకసారి ధరిస్తే దీని అద్భుత ప్రభావమును తప్పక చూడగలరు.

ఒరేడు రు 1-15-0, ప్యాకింగు, పోస్టేజి అ॥ 13
మూడు ఉంగరముల ఖరీదు రు 5/-
12 ఖరీదు రు 18/- మాత్రమే. గుణములేదని ఋజువుచేసిన డబ్బు వాపసుచేయబడును.

మీ సమీపవారి రిపోర్టులు
వెండి, ధాన్యము ధరలను గురించి చేయు క్రమముగా ప్రచురించుచుండు మానవారి రిపోర్టుల సహాయమున పాటియాల సంస్థానములో నేను శంకుస్థాపన శ్రీ కృష్ణగారు రెండు లక్షల రూపాయలు సంపాదించిరి. ఖరీదు రు 101/- లాభముగా నూటికి 10 వంతు యిచ్చెదమని వాగ్దానము చేసినవారికి ఖరీదు రు 16-4-0 మాత్రమే. 5(2-57)

EASTERN ARTS ACADEMY,
P. B. 233. LAHORE.

తుప్పు, బొల్లి వైగైరా
మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు
గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో.
(రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

ఘనసారచందిని
ఎరుపు, పసిమి, తెలుపుగల రంగులు, మూత్రపు మంట, స్త్రీల కుసుమవ్యాధులకు వజ్రాయుధం. అనుపానమునకు చందిని ఆత్తరు సహా పెట్టు రు. 2-1-0. పోస్టేజి రు. 0-9-9.

పి. వి. ఏ. అండు కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిచేపి, నెల్లూరుజిల్లా.
మద్రాసు బ్రాంచి:— 7, రీతమొదలియారి, జార్జిటౌన్, పెద్దమిట్టాక్ ఎదురుగ.

గంటల పంచాంగం

తారణ సం॥ చైత్ర బ॥ పంచమి
1944 సం॥ ఏప్రిల్ 13 గురువారం
సూ॥ పం॥ రా 12.0 జ్యే॥ రా 10.46 వర్జ్యం లేదు.
బ॥ షష్ఠి ఏప్రిల్ 14 శుక్రవారం
సూ॥ మ॥ రా 10-44 మూ॥ రా 10-14 వర్జ్యం రా 8-40 మొ 10-14 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ చైత్ర బ॥ పంచమి
గురువారము

శాంతిసాధకం కాదు

అమెరికా దేశీయాంగకార్యదర్శి యగు కార్డెలు హుల్లుగారు తమ ప్రభుత్వ మికమీద ప్రపంచ వ్యవహారములయందు దనుసరింపదలచిన విధానమును నిర్వచించుచు గావించిన ప్రసంగమును అన్ని దేశములవారును అత్యంత శ్రద్ధతో గమనించెద రనుటకు సందియము లేదు. ప్రకృతి సిద్ధమగు ఖనిజసంపద వలనను, ఇతర సంపత్తి వలనను, అమెరికా దేశ మిపుడు ప్రపంచములోని బలవత్తర దేశములలో కెల్ల అగ్రపీఠము నధివసించుచున్నది. అయినను, అమెరికావాసు లింతవరకును, అన్యజాతులవివాదములం దెక్కడ చిక్కుకొందుమో యను భయముచే, అంతర్జాతీయవ్యవహారములందితరులతో చేతుల కలపి పని చేయుటకు సంశయించుచుండిరి. హుల్లుగారి వలె, గావించిన ప్రకటనవలన అమెరికా తన వెనుకటి సంశయములకు స్వస్తి చెప్పి, ప్రపంచవ్యవహారములం దికమీద ఇతర దేశములతో కలసి పని చేయుటకు నిశ్చయించుకొనెనని, స్పష్టపరచిరి.

హుల్లుగారి ప్రసంగమును ముఖ్యముగ రెండుభాగములుగ విభజింపవచ్చును. అందు మొదటిది, నేటి మహాసంగ్రామమున తటస్థరాజ్యములకు సంబంధించినది. ఈ రాజ్యములు, శత్రువుండలికి ఏమాత్రము సహాయ మొనర్పరాదనియు, అందుకు విరుద్ధముగ వ్యవహరించినయెడల, మిత్రదేశములనుండి సప్లయిల నందుట కవకాశ ముండదనియు ఆతడు హెచ్చరించెను. టర్కీ, స్పెయిను, స్వీడన్, ఐర్లండు మొదలగు దేశముల కీ హెచ్చరిక ఉద్దేశింపబడెనని వేరుగ చెప్ప నక్కర లేదు. ఉభయపక్షములవారితోడను సమమగు స్నేహసంబంధములు నిర్వహించుకొనుట, తాటస్థ్యము యొక్క ప్రధాన లక్షణము. అందుచే హుల్లుగారి హెచ్చరిక, నేటి తటస్థదేశముల కెంతవరకు నచ్చునో, అక్షరాజ్యములతో తాము సాగించుచున్న వ్యాపారమున కా దేశము లెంతవరకు పడలుకొనునో చెప్పుట కష్టము.

సంగ్రామానంతర అంతర్జాతీయ నిర్మాణమునుగురించి హుల్లుగారు ప్రసంగించుచు, ఐరోపా దేశములయందు బలమగు ప్రజాప్రభుత్వములు నెలకొల్పదలచితిమనియు, ప్రపంచశాంతి రక్షణకు ప్రత్యేకముగ నొక అంతర్జాతీయ సమితి నెలకొల్పబడు నని యు వెల్లడించిరి. ఆసమితి సౌష్ఠవముగ పని చేయుటకుగాను అమెరికా, బ్రిటిషు 'కామన్ వెల్తు' రష్యా, చైనా దేశములు నాల్గును క్రమలో తమకు గల వివాదముల నర్దుకొని ఏకీభావముతో వ్యవహరించవలసి యున్నదనియు నుడివిరి. హుల్లుగారు, ప్రజాప్రభుత్వముల స్థాపనను, ఐరోపాదేశములకు మాత్రమే పరిమితి యొనర్చుట విచిత్రముగనున్నది. ఆసియా, ఆఫ్రికా ఖండములయందలి దేశములకు గూడ అట్లాంటికు ప్రకటనను వర్తింపజేయవలెననియు, ఈ దేశములలోగూడ ప్రజాప్రభుత్వముల నెలకొల్పుటను సంగ్రామాదర్శములో చేర్చవలెననియు ఆసియాదేశములు ఆందోళన మొనర్చుచున్నవి. అట్టిచో హుల్లుగారి దేశము గురించి 'హానము' వహించుట, అమెరికా వైఖరిని గురించి సందియముల గల్గింపక మానదు. అట్లాంటికు ప్రణాళిక సమగ్రమగు స్మృతివంటిదిగాదని హుల్లుగారు నుడివిన వాక్యము, ఆసియా జాతులపై తమ ఆధిపత్యమును యథాపూర్వముగ సాగించుకొనదలచిన శ్వేతజాతుల కిత్తోధికమగు ప్రోత్సాహ మొసగుననుటకు సందియము లేదు.

సంగ్రామానంతర ప్రపంచ శాంతిరక్షణకు నెలకొల్పదలచిన అంతర్జాతీయసంస్థనుగురించి హుల్లుగారు గావించిన సూచనలు గూడ అంతఆశావహముగ లేవని చెప్పక తప్పదు. ఈ సంస్థ, ఇంచుమించు పూర్తిగ, అమెరికా, బ్రిటను, రష్యా చైనాలవైఖరిపై నాధారపడియుండు నని హుల్లుగారే అంగీకరించిరి. అందుచే, నీ నాల్గు రాజ్యములును తమలో తమకు గల వివాదముల తొలగించుకొని ఏకీభావముతో వ్యవహరించుటకు ప్రయత్నింపవలె నని హుల్లుగారు సూచించిరి. అటులే జరుగుచో, సంగ్రామానంతర మీ నాల్గు రాజ్యములును కలసి, ప్రపంచముపై నాధిపత్యము చలాయించుటకు ప్రయత్నించు నని ఇతరులు శంకించుట తప్పుగాదు. దీనికిని, గత రెండు మహాసంగ్రామములకును, మూలకారణము లగు "మైత్రి యొడంబడిక"లకును ఎక్కువ భేదము లేదు. అందుచే ప్రపంచమున నిజమగు శాంతిని నెలకొల్పుటకు హుల్లుగారిపుడు ప్రకటించిన విధాన మేమాత్రము కార్యసాధకము గాదని వేరుగ చెప్పనక్కరలేదు.

పాకిస్థాను అంతరార్థం
లియాకత్ ఆలిఖాను గారి వివరణ

పాట్నా, ఏప్రిలు 11:

ఇచ్చట జరుగుచున్న పాకిస్థాను మహాసభలో నేటిదినం ముస్లింలీగు కార్యదర్శి నవాబు జాదా లియాకత్ ఆలిఖాను గారు ప్రసంగిస్తూ పాకిస్థాను మహమ్మదీయుల జన్మహక్కనియు, ఎట్టిత్యాగమైనను గావించి ఈ హక్కును సంపాదింప మహమ్మదీయులు సంకల్పించుకొనియున్నారనియు భారత స్వాతంత్ర్యంకూడ పాకిస్థాన్ సిద్ధాంతంలోనే ఇమిడియున్నదనియు చెప్పిరి. కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రివర్గాలు మహమ్మదీయుల హక్కులపట్ల నిరాదరణ ప్రకటించుటయే మహమ్మదీయులలో ఈ సంకల్పం దృఢపడుటకు కారణమనిరి. ఉద్యమం ప్రారంభమైనప్పుడు ఈ విషయమై హిందువులలో విపరీతమగు అభిప్రాయములు వ్యాపించెనుగాని ఇప్పుడిప్పుడు పాకిస్థాను సూత్రాన్ని అంగీకరించడమే హిందు మహమ్మదీయ సమస్య పరిష్కారానికి సాధనమని హిందూ నాయకులలో కొంతమంది ముఖ్యులు తలచుచున్నారు. పాకిస్థాను సిద్ధాంతాన్ని అంగీకరించుటచే భారత స్వాతంత్ర్యసంపాదన సులభ సాధ్యమగును అని లియాకత్ ఆలిఖాను గారు చెప్పిరి.

మరికొంతమంది మహమ్మదీయ నాయకు లుపన్యసించిన విస్తుట మహాసభ సమావేశం ముగింపబడెను.

పంజాబులో ముస్లింలీగు మంత్రివర్గం
హిందువులు తోడ్పడకూడదని హిందునాయకుల నిర్ణయం

లాహోరు, ఏప్రిల్ 11:

పంజాబులో ముస్లింలీగు మంత్రివర్గము నేర్పరుచుటకు జిన్నాగారు గావించుచున్న ప్రయత్నములనూర్చి ఆలోచించుటకు నేటిదినం లాహోరులో హిందూ సంఘపు నాయకులు ప్రత్యేకముగ సమావేశమై రహస్యచర్చలుజరిపిరి. రాజా నరేంద్రనాథు, సర్ గోకులచందునారంగు, లాల్ సీతారాంగార్లు మరికొంతమంది ఈ సమావేశములో పాల్గొనిరి. ప్రస్తుతం అధికారమునందున్న యూనియనిస్టు మంత్రివర్గంవారు సాంఘిక పక్షపాతం ప్రకటిస్తు హిందువులకు అన్యాయం అపకారం గావించిరని యు, కాని జిన్నాగారి ప్రయత్నాలు ఫలించి ముస్లింలీగు మంత్రివర్గం ఏర్పడినచో, అది హిందుసంఘంపట్ల మరింత ప్రతికూలముగ నుండునుగాన పంజాబులోని హిందువులందరు తమ విభేదములను సర్దుకొని ఐకమత్యముతో ముస్లింలీగు మంత్రివర్గం ఏర్పడకుండుటకై గట్టిగ పనిచేయవలయునని కోరుచు ఒక తీర్మానం గావింపబడెను. ప్రత్యక్షంగాకాని పరోక్షంగా కాని ముస్లింలీగుమంత్రివర్గస్థాపనకు హిందువులు ఎట్టి తోడ్పాటు ఒసగకూడదని ఉద్బోధిస్తు తీర్మానం గావింపబడెను.

రాజప్రతినిధి

న్యూఢిల్లీ, ఏప్రిలు 11:

రాజప్రతినిధి సంచారం ముగించి ఢిల్లీ చేరారు.

డర్బనులో భారతీయులకు గృహసౌకర్యములు
12 ఎకరములు కొన మునిసిపాలిటీ నిర్ణయము

డర్బన్, ఏప్రిలు 11:

భారతీయుల గృహనిర్మాణస్కీముకుగాను 12 ఎకరములభూమిని కొన డర్బను మునిసిపాలిటీవారు నిశ్చయించిరి. ప్రతిపాదనకు అనుకూలముగా 8 వోట్లు ప్రతికూలముగా 7 వోట్లువచ్చెను. భూమిఖరీదు 12 వేల పౌనులు. భారతీయులకై ఎకరమునకు వేయిపౌనులు ఖర్చుచేయుట ఎంతమాత్రమును న్యాయముకాదనియు, ఆభూమిని ఐరోపీయుల గృహనిర్మాణస్కీముకై వినియోగింపవలెననియు ఒక సభ్యుడు చెప్పెను. రాయిటర్.

రష్యాయుద్ధం
1 వ పేజీ తరువాయి

నుల వశమైనది. స్కాలా ప్రాంతంలో దక్షబంధంలో పడివుండిన తమ బృందములను జర్మను దళములు తిరిగి కలసుకొన్నవి.

టెరోనోపోల్ మార్గాన మాడ్లినియా సోవియట్ రిపబ్లిక్‌లోని ఒక మండల కేంద్రాన్ని రష్యనుదళములు వశపరచుకున్నవి. దాని సమీపంలోని మరి 100 జనపదములు కూడా రష్యనుల వశమైనవి. ఒక రైల్వేస్టేషను చుంగార్ ద్వీపకల్పంలో శత్రువు నిశ్శేషమైనది. చుంగార్ రైల్వేస్టేషన్ సోవియట్‌సైన్య వశమైనది. చుంగార్ మీదుగా క్రైమియాలోకి తిన్నగా రైలుమార్గం వున్నది.

ఒడెస్సా పతనంవల్ల ఇటు రుమేనియాలో, అటు క్రైమియాలో దెబ్బతీయడానికి రష్యనులకు వీలైనది. రుమేనియా ప్రాంతంలో దక్షిణాన డానూబ్ ముఖద్వారం వైపుగా పడమట కాన్స్టేటియన్ కొండలద్వారా ట్రాన్సిల్వేనియా, సంగరీ ప్రాంతాలవరకు రష్యనుసేనలు పురోగమించ గలవు. జనరల్ మలినోవ్‌స్కీ యూక్రేన్ సైన్యం కోసేల్, బుకోవ్ దళములతో కలిసి ఇకపై ఉద్యమించవచ్చును.

పాస్కాని పడమట పోరుసల్పే సోవియట్ దళములు పాలెస్టి ఉత్తరాన వంద మైళ్లలోని కొన్ని చిన్న చమురుగనులకు 40 మైళ్ల దూరంలో వున్నవి.

ఒడెస్సాకు దక్షిణాన నైరుతిన సోవియట్ సైన్యదళాలు, జర్మన్ దళములను ల్లసముద్రం అంచున నెట్టివేసి వాటిని నాశనంజేసే ప్రయత్నం చేస్తున్నవి. అక్కడక్కడ జర్మన్ దళములు లొంగిపోతున్నవి.

పెరికోప్ భూసంధిలోని శత్రుదళములను క్రమక్రమంగా సోవియట్ దళములు బయటకు లాగివేస్తున్నవి. ఆ ప్రాంతమంతా జర్మనులు, రుమేనియనుల శవములతో నిండివున్నది.

క్రిమ్ దక్షిణానవున్న అక్షరాజ్య నేతలు చక్రబంధంలో పడినవి. అనేక ఆయుధములు ఇతర శత్రు యుద్ధసామగ్రి విస్తారంగా రష్యనులకు దొరికింది చాలమంది జర్మనులు, రుమేనియనులు ఖైదీలుగా చిక్కిరి.

డా. ఆ. దేశాంగమంత్రి ప్రకటనలు
ఐరోపీయుల ఆందోళన

కేప్‌టౌను, ఏప్రిలు 11:

దేశాంగమంత్రి ప్రతిపాదించిన డిమాండుపై జరిగిన చర్చలో డోమినియనుపార్టీ ప్రతినిధియగు ఆకూటుగా గిట్లు చెప్పెనని:-

స్కైంగు అట్టు ఆమోదింపబడినప్పటి నుండియు నూతన దేశాంగమంత్రి ఐరోపీయుల మానసములను కలవరపెట్టు ఉపన్యాసములను గావించుచున్నాడు. మునిసిపాలిటీలు భారతీయులకు వోటు నివ్వవలెనని ప్రోత్సహించుట కాయన 1943 సం॥ డిసెంబరు 12 తేదీన పీటర్‌మారిట్సుబర్గులో ప్రయత్నించి యుండెను. ఈ మంత్రి ఎసెంబ్లీకి ఎన్నుకొనబడియుండలేదు. 15 సంవత్సరములుండి సెనేటులో సభ్యుడుగా నున్నాడు ఈకారణముచేత ఆయన ఉపన్యాసములు 10 రెట్లు అనర్థదాయకమగుచున్నవి. దక్షిణాఫ్రికాలోనికి భారతీయులు ప్రవేశించినది మొదలు వారి కనేక సౌకర్యములొసంగబడెను. ఈ విధముగా సౌకర్యములిచ్చుచు బోయిన యెడల భారతీయులు ద. ఆఫ్రికా నంతటిని ఆక్రమించెదరు. సేటాలులో ప్రవేశము పూర్తియైనమీదట యితర రాష్ట్రములలోనికి వారు ప్రవేశించెదరు. సమానహక్కులు పొంద కృతనిశ్చయులైయున్న భారతీయులు మొదటి విషయగా యెట్టి సౌకర్యములనైనను అంగీకరించెదరు. ఇందు విషయమై దేశాంగమంత్రి సేటాలు ఐరోపీయుల అభిప్రాయమును, కనుగొనవలెను.

డొమినియను పార్టీ సభ్యుడగు గోల్డెన్ బర్గు గారుపన్యసించుచు, తన పార్టీయందలి కొందరు సభ్యులు భారత సమస్య విషయమై గావించిన ప్రకటనలకు తీవ్రమగు అసమ్మతి వెలిబుచ్చి యిట్టి ప్రకటనలు మహత్తరమైన ఈ సమస్యా పరిష్కారమునకు ప్రతిబంధకములని చెప్పిరి. బహిరంగముగా మంత్రి చేసిన ప్రకటనలకు గోల్డెన్ బర్గుగారు ఆయన నెంతయు అభినందించి, సేటాలునందలి నోరుగలమైనారటీ చేయుచున్న ఆందోళనవల్ల మంత్రి తన వైఖరిని మార్చుకొనవని ఆశించెను. ధైర్యముతోను, ఉదారబుద్ధితోను సమస్య నెదుర్కొను దృఢసంకల్పమును మంత్రి వెల్లడించెనని చెప్పెను.

దేశీయుల ప్రతినిధి యగు మాజైనో గారు ప్రసంగించుచు, డొమినియను పార్టీలో నున్న మంత్రి సహచరులు కొందరు జాతివిచక్షణ నాధారము చేసికొని వాదించుచున్నారు. ఈ వాదములకు మంత్రి ధైర్యముగా సమాధానమొసంగుట సంతసము కలిగించుచున్నది అని చెప్పిరి.

దేశస్థుల ప్రతినిధియగు బలింజర్ సతి ప్రసంగించుచు, ఐరోపీయులు భారతీయులున్న ప్రాంతములలోనికి ప్రవేశించుటవల్ల భారతీయులు తమ యిండ్లు, వాకిళ్లు పొలములు వదలిపెట్టి వెళ్లవలసి వచ్చుట తనకు ఆందోళన కలిగించుచుండెననియు, దర్బన్ నిజసమస్య యిదియేగాని, ఐరోపీయుల ప్రాంతములలోనికి భారతీయులు ప్రవేశించుటకాదనియు చెప్పెను.

ఆకూట్ గారు మరల ప్రసంగించుచు, ప్రభుత్వమువారు డర్బను మునిసిపల్ పరిధ్దులకు చెలుపల 2 వేల ఎకరములు పుచ్చుకొని, అచ్చట భారతీయుల కొక పట్టణము నిర్మింపవలెననియు, ఇట్లుచేసిన యెడల భారతీయుల గృహసమస్య 25 సంవత్సరములవరకు పరిష్కార మగుననియు చెప్పిరి.

కేప్‌టౌన్, ఏప్రిల్ 12:

"సేటాలులో భారతీయుల స్థితినిగురించి ఈ దేశంలోని యూరపియనులు భారతీయులుగూడ స్పష్టముగ తెలిసికొనియుండుటం చాల అవసరం". దక్షిణాఫ్రికా శాసనసభలో దేశీయాంగ వ్యవహారములు చర్చకు వచ్చినపుడు దేశీయాంగ మంత్రి క్లాక్‌స్టన్ గారు పై విధంగా అన్నారు.

ఉభయజాతులకు సంతృప్తికరంగా పుంజేలాను, యెవరి ఆత్మ గౌరవానికి భంగం కలుగకుండేలాగూ ఈ సమస్యను పరిష్కరించుటకు నేను ప్రయత్నిస్తున్నాను. కాని డొమినియన్ పార్టీ సభ్యులు నీటేగారు, ఆకట్‌గారూ గూడ, పౌష్యమగు పరిష్కారం కుదరకుండా చేయడానికి తమ సర్వశక్తులనూ వినియోగించి ఆటంకాలు కల్పిస్తున్నారు.

గత డిసెంబరు మాసంలో నేను సేటాలు పురపాలక కార్యసంఘాల సమావేశంలో ప్రసంగిస్తూ భారతీయ సమస్యను పరిష్కరించక తప్పదనీ, వారికి ప్రత్యేక సాంఘిక ప్రాతినిధ్య మొసగు టుచితమనీ నే నన్నాను. భారతీయులు ప్రత్యేక ప్రాతినిధ్యాన్ని కోరరనే విషయం నాకదివరకే తెలుసు. భారతీయులకు ఎక్కడనో ఒక చోట నివాస సౌకర్యాలు కల్పించితీరాలి. ఈ విషయంలో భారతీయులు తాము పెంచుపెట్టిన పట్టుకవచాలు-కృత్రిమ బట్టి యైన నివాసాలను ప్రత్యేకించు పద్ధతి కంగీకరిస్తున్నారు. భారతీయు లీ దేశమునకు వచ్చుటకు, తామేమాత్రము బాధ్యులము కాదని సేటాలు శ్వేతజాతులకట హాస్యాస్పదము.

నేడు భారతీయులహక్కుల తీవ్రముగ ప్రతిఘటించిన ప్రజలే- భారతీయులవలని అత్యధికమగు లాభములనంది, మదించిన వారై యుండుట విచిత్రము. పీలే భారతీయులకీ భూముల విపరీతమగు ధరలకు విక్రయించి యుండిరి సదరు క్రయములకు వీరి కంపెనీలు భారతీయులకు పెట్టుబడిచేసినవి. భారతీయ సమస్యను పరిష్కరించుటకిక నాటంకములు గల్పింపక, సామంజస్యతతో నాకు తోడ్పడవలెనని తుదిసారి మరల విజ్ఞప్తి చేయుచున్నాను. భారతీయ నివాసములకొరకు 20 లక్షల పౌనుల నిచ్చింపవలెనని సంగ్రామానంతర పునర్నిర్మాణ సంఘము వారు సూచించిరి. అటులచేసినయెడల నీ సమస్య చాలవరకు పరిష్కారమగును. డా॥ జె. జెట్టిమైనో గారు ప్రసంగించుచు అక్షరము ఒకలక్షమంది భారతీయులవైనను భారతదేశమువదలగానే ప్రపంచములో దేశ ప్రాంతములకును పంపివేయవలెననియు, అందుకు ఆకర్షణలు కల్పించుటకు కోట్ల పౌనులవైనా వెచ్చించవలెననియు, భారత సమస్యను పరిష్కరించుట కితరమార్గము లేదనియు నుడివిరి.

నిజాం సాగర్ హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము

హైదరాబాదు, ఏప్రిలు 11:

నిజాం సాగర్ హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము నిర్మాణమునకు, నిజాముప్రభుత్వమువారు 5 ఏళ్లమీద రు 50 లక్షలివ్వనిశ్చయించిరని తెలియుచున్నది. దీని నిర్మాణము త్వరలో ప్రారంభింపబడును.

సరిహద్దు యుద్ధం
1-వ పేజీ తరువాయి

కొలాన్ని శత్రుఘాటిని తట్టుకుంటూ చైనా - అమెరికాసేనలు మోగాంగ్ లోయలో తాపీగా నడుచుకుంటూ క్రమపురోగమనాన్ని సాగిస్తున్నవి. ఇంకా వారాజఘద్వద్ద పోరు సడలలేదు. ప్రదేశమా గహనాతి గహనం. శత్రువు భృతమా తీవ్రాతి తీవ్రం. వాతావరణమా వానికే అనుకూలం. పీటికితోడు అప్పుడే చినుకులు గూడా పడ్డ మన పురోగమనానికి ఆటంకమైనవి. కొన్నివారాలుగా పోరుతూన్నా గూడా లూబాన్ దాటి మనం మూడు నాలుగు మైళ్లకు మించిపోయింది లేదు.

అడుగడుక్కీ శత్రురక్షణ శ్రేణుల ఛేదించుకుంటూ అమెరికను టాంకులు ఫిరంగిబండ్లతో సహితంగా కదలిపోతున్నవి. నిలువరించి ఎదిరించాలని వానికి సంకల్పం లేకపోయినా వర్షపు చినుకులు వానికాశాంకురముల మొలకలెత్తించినవి. మనలను అటకాయిద్దామని అనుకొని వుండక పోవచ్చు గాని మన గమనాన్ని ఆలస్య మొనర్చుదామని వాని కిప్పుడు తట్టింది.

తప్పించుకు పోయాడు

పాడ్జన్ ప్రాంతాల మిత్రబంధంలో బడిన శత్రుసేన తప్పించుకు పోయింది. హింసకుపాలైన శత్రువునకు దక్షిణాన 30 మైళ్లదూరంలోవున్న కామయాంగ్ నుంచి సాయంవచ్చివుండొచ్చు. దక్షిణముఖంగా పోయినకొద్దీ ఈలోయ విశాలంగావుంది. పక్కారోడ్లు మంచిమార్గా లున్నయి వాటిని బాగుచేసుకోవటానికి శత్రువుకు చక్కని అవకాశాలుగూడా వున్నాయి. వీటిలో ఏదో ఒక రోడ్డు వెంబడే పాడ్జన్ చక్రబంధనంనుంచి ఫిరంగుల నీడ్చుకొని పలాయనాన్ని చిత్రగించి వుండవలె. పాడ్జన్‌నుంచి చీలిపోయిన ఒక రోడ్డువెంబడి నేను కారులోపోయాను గస్తీవిమానం 100 అడుగుల పైన యెగిరి నారోడ్డు ఎల్లా కనిపించదో మాకర్థమైంది. అయితే ఇంత చక్కని రోడ్డునుమటుకు ఉత్తర బర్మాలోనే చెక్కడా చూడలేదు. రోడ్డువెడల్పు 8 అడుగులు. రోడ్డు కిరువైపుల చెట్టురుపొదలు, తాటి జొత్తులు యితర చెట్లు డొంకలు దండిగవున్నయి ఉభయసేనలకూ యీ ప్రాంతాల పెద్దసంఘర్షణలు జరుగవచ్చు. ఇక్కడ కాలమానం నిలకడగా వుండేదు. అయితే హూకాంగ్ లోయకన్న వర్షకాలం మోగాంగ్‌లోయ తక్కువ భీకరంగా వుంటుంది. ఈలోయలో అంతా గూడా రోడ్డు వుంటే జపాను సేనలనిరు రపోనిస్తుమా?

17 వ సేన బయటబడిన గాథ

ఇంఫాల్ రంగం, ఏప్రిల్ 8:

17 వ సేనానాయకుని పేరు మేజర్ జనరల్ చెనాంట్‌కోవన్. మూడువారాలు చిన్‌కొండలద్వారా బయటబడిన గాథ నితడు తెలియ చెప్పాడు. ఈ సేనను అనగా 10 లక్షలమందిని సమూలంగా నాశనం చేశామని మూడుసార్లు శత్రువు ప్రగల్భాలు చెప్పుకున్నాడు. మన సేనలిరువైపుల పిస్తు పోయినయి. మనసేనలే 1800 మంది శత్రుసైనికుల సంహరించారు. పడే పడేపోవటంతోటే తమసైనికులను జేరవయ్యాలనే గట్టిపట్టుదల వానికి బాగావుంది. తమ సంరంభంలో తోడ్పడిన బ్రిటను సైనిక బృందమును సర్వసేనాని బాగా అభినందిస్తూ కృతజ్ఞతను వెల్లడించాడు.

ఇంఫాల్‌కు ఈశాన్యాన శత్రువు కొండనుపట్టెను

న్యూఢిల్లీ, ఏప్రిలు 12:

కొహిమప్రాంతంలో శత్రువు యుద్ధకార్యాల వరువడి కొంతతగ్గినదనియు, ఈ రంగం యుద్ధస్థితిలో ప్రత్యేకంగ చెప్పతగిన మార్పేమి లేదనియు నేటిదినం ఆర్మీయ ఆసియా యుద్ధకేంద్రమునుండి వెలువడిన ప్రకటన తెలుపుతూవున్నది. కొహిమ రోడుమీద శత్రువులు లేకుండాచేయుటకై మనసేనలు ప్రారంభించిన ప్రయత్నాలు సాగుచున్నవి. ఇంఫాల్ సమప్రదేశాన శత్రువులు ఈశాన్యపు దిక్కున యున్న ఒక చిన్న కొండను స్వాధీనపరచుకొనిరనియు యీ ప్రదేశంలో జరిగిన సంఘర్షణయందు శత్రువుకు అధికమగు నష్టం కలిగిందని ప్రకటింపబడినది.

ఆరకాను రంగంలో 11 తే మిత్రసేనల విజృంభణ శత్రువులు తిరుగుదాడులు జరిగినట్లు ప్రకటింపబడినది.

టిడ్డింగోడు ప్రాంతాన గస్తీదళాలకు సంఘర్షణ జరిగింది.

టాము పాలెలుకోర్డులందు శత్రువు ఏర్పరచిన అడ్డంకులు తీసివేయబడిన పనియు మనసేనల నైనకభాగంలో రోడ్డుపై ఎట్టి అడ్డంకులు లేవనియు ఈప్రకటన తెలుపుచున్నది.

10, 11 వ తేదీలయందు మిత్ర విమానాలు పెగు రైలుస్టేషను మీద నటాలిను బ్రిడ్జిమీద బాంబులు వేసినట్లు ప్రకటింపబడినది. ఉత్తర బర్మాలోను ఆరకాను రంగంలోను శత్రుస్థావరములపై కూడ మన విమానాలు బాంబులు వేసినవి.

శత్రు వ్యూహరచనా చాతుర్యం

వాషింగటను, ఏప్రిల్ 11:

శత్రువ్యూహం పకడ్బందీగాను, మంచి నేర్పుతోను, బలమైన సన్నాహాలతోనూ సాగుతూ వుండివుండాలి. లేకపోతే శత్రువు దుర్గమమైన అరణ్యప్రాంతాలను, గిరి, శిఖరాలను దాటి ఎల్లా రాగలుగుతాడు. దాటి రావడమేగాక 150 మైళ్లు సాంద్రారణ్యగిరి ప్రదేశాల నధిగమించి పెద్దపెద్ద ఫిరంగిబండ్లను టాంకులను మోటారు శకటాలను తర్లించుకు వచ్చాడంటే వాని వ్యూహరచనా చాతుర్యం వెల్లడౌతోంది. అయినాకూడా బ్రిటిషు రహదారుల ఇంకా చెక్కుచెదరలేదు. బ్రిటిషు బలగమూ మొక్కపోలేదు. ఈ వాటికి యుద్ధరంగానికి క్షీబ్రిటిషు అక్షోహిణీలు త్వరితగతిని బయలుదేరవలె వుండాలి. అని బర్మా సంరంభాన్ని గూర్చి న్యూయార్కు టైమ్సు వ్యాఖ్య వ్రాసింది.

సర్ విజయాకు కార్పొరేషను సన్మానం
వివిధరంగాల పేర్గాంచిన నాయకులు

మదరాసు, ఏప్రిల్ 12:

సర్ విజయగారు ఆంధ్రమహాసభాధ్యక్షులకు మదరాసు కార్పొరేషను కౌన్సిలువారు నేడు సాయంకాలం సన్మానపత్రి మొసంగిరి. కార్పొరేషను భవనము, సభామందిరము చక్కగ అలంకరించబడెను. సర్ విజయగారు రాగానే, మేయరు డా॥ నయంతుల్లాగారును, కమిషనరు ఒ. పుల్లారెడ్డిగారును వారికి మెట్లవద్ద స్వాగతమొసంగి సభ్యులందరితోకలిసి ఫోటో తీయించుకొన్నపిదప సభామందిరమునకు గొంపోయి సభ్యులందరిని ఒకరి తరువాత నొకరిని మేయరుగారు ఎరుకపరచిరి. వృద్ధ వృద్ధ కౌన్సిలుస్థులతో గాంధిజీతోసేనున్నపుడు విజయగారు మందహాసముతో సభ్యులందరికరస్పర్శ గావించిన విమ్మట మేయరుగారు యీదిగువ సన్మానపత్రమును చదివిరి:—

"మదరాసు నగరవాసులకు మీయందు గల గౌరవాదర భావములను వెల్లడింపయీ సన్మానపత్ర మొసంగుచున్నాము. ప్రసిద్ధుడైన మీ రాజనంశంవారు దేశమ

వెల్లింగ్‌టన్ టాకీస్‌లో
13—4—44 తేది
మ॥ 8-30 గంటలకు ప్రత్యేక మ్యాటనీ
చెంచులక్ష్మి
(తెలుగు)
మిగతా ప్రదర్శనములు మామూలు మాదిరిగానే ఉండును.

తమిళ సంవత్సరాది సెలవుదినమున
ఆనందింపుడు
సాగర్ టాకీస్
13-4-44 తేది నుండి
దివ్యమైన 11 వారము
గురువారము 13 తేది
మ॥ 2-45 గంటలకు ప్రత్యేక ప్రదర్శనము
శుక్ర, శని, ఆదివారములలో
3 ప్రదర్శనములు.
మ॥ 2-45; సా॥ 6-15; రా॥ 9-30 గం॥లకు.
ప్రకాశ్ వారి
జయప్రదమైన చిత్రరాజము
రామరాజ్య
లేక
(లవకుశ)
ప్రజలు అత్యధిక సంఖ్యలు సపుటుంబ సపరివారముగా వచ్చిచూచి ఆనందించుచున్నారు
ఎవ్వర్ గ్రీన్ వారి విడుదల

తమిళ సంవత్సరాదికి ఆనందదాయక చిత్రం
13-4-44 తేది గురువారమునుండి
సెలెక్టు టాకీస్‌లో
అరవ సంవత్సరాది 13-4-44 తేది
మ॥ 3 గంటలకు ప్రత్యేక ప్రదర్శనము.
శని, ఆదివారములలో 3 ప్రదర్శనములు
మ॥ 3; సా॥ 6-15, రా॥ 9-30.
మిగతాదినములలో 2 ప్రదర్శనములు.
ఖజానాలో పేరు సంపాదించిన
రమోల నటించిన
త్యాగయ్యార్ వారి చిత్రరాజము.

ఖామోషి
రాందులారి, లీలా మిశ్రా, మనోరమ
ఇందు పాల్గొనిరి.

బహుమానము రు. 1,000.
మెనోలైట్ పిల్సు అనేకరోజులుగా నిలిచిపోయిన ఋతుస్రావమును ఒకేసారిగా రప్పించును. వెల రూ. 5-8-0 మెన్సోలైట్ స్పెషల్ ఋతుస్రావమును వెంటనే చేకూర్చుశక్తిగలది వెల రు: 12-4-0
గ్యారంటీ: సారెల: 2 నం॥ తాత్కాలికముగా గర్భనిరోధానికి గొప్ప ఔషధము. వెల రు. 5-4-0. నిశ్చంకర గర్భనిరోధమునకు రు. 10-4. దీనివల్ల గుణములేదని నిరూపించువారికి రూ. 1000 బహుమానము.
KAVIRAJ L. SINGHA, (A.P.M.)
Gawalmandi, LAHORE, 3 (2-91)

నెరసిన వెంట్రుకలు
పోగొట్టుకొనుడు
"నివలైన్ హైరాయిలు" (రిస్టెడ్)
ఇంగ్లండులో మంతనెనరినారే, అమూలాగ్రంగా నల్లగా నగిసిగలాడునట్లు చేయును. ఇది 10 సంవత్సరములకు పైగా డాక్టర్లచే వాడబడి సిఫార్సుచేయబడినది. రంగువేయడం మానివేయండి. నివలైన్ విక్రైన్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- మూడుసీసాలు కొంటే పోస్టేజి ఉచితం.
ఏజంట్లు:—అప్పా అండ్ కో,
286, వైనాబజారుగోడ్డు, మద్రాసు.
స్టాకిస్టులు:—సి. జె. సేత్, 2, బందర్ వీధి, మద్రాసు. న్యూ స్ట్రీట్, తిరుపతి.

MALARIDOL
TRADE MARK
CURE AND PREVENTIVE
CHRONIC AND OCCASIONAL
MALARIA
JAMBU & CO.
MADRAS

కార్బోలా
చాల సంరక్షణి
లిక్షణము కలుగు మలబద్ధకము, ఉబ్బసము, పులియాలు, పొట్ట, బ్రణము, యాచ్చలు, చేగ వంటి రోగములను నివారించుచున్నది. దంతోత్పత్తిని సుఖకారముగా జేయుచున్నది. లిక్షణ బలహీనులుగాను, వ్యాధిపరులుగాను జేయుచున్నది.
లాక్షి ఒకటి
ఖరీదు రూ. 1
పుస్తకము తిరిగము
బ్రాంచ్—శ్రీ శ్యామలా కెమికల్ అండ్ మెడికల్ రీసర్చ్ లేబొరేటరీ, 250, మద్రాసు
స్టాకిస్టు—వారా అండు కంపెని, మద్రాసు
ఇతర డాక్టర్లు అన్ని మందులందును దొరకును.

ఆంధ్రమహాసభాధ్యక్షుని ఆంధ్రదేశపర్యటనం

రాజమహేంద్రవరంలో ఘనమగుస్వాగతం

పూలదండలతో ప్రయోజనము లేదని సర్ విజయ

(మా విలేఖరులవద్దనుండి)

గుంటూరు, ఏప్రిల్ 10:

నిన్న సాయంకాలము గాంధిమైదానములో ఆంధ్ర మహాసభాధ్యక్షులైన సర్ విజయాగారు ఉపన్యసించారు. శ్రీ నడింపల్లి వేంకట లక్ష్మీనరసింహారావుగారు అధ్యక్షతవహించారు. సభకు దేశభక్త కొండా వేంకటప్పయ్య పంతులు, చుండూరి వెంకటరెడ్డి, నడికుదురు నూనూరు తిమ్మప్ప శెట్టి, పున్నవ లక్ష్మీపున్నవ లక్ష్మీనారాయణ, చెరుకువాడ నరసింహము, ఆత్మకూరి గోవిందాచారి, కల్లూరు సుబ్బరావు, ప్రతాపగిరి వెంకటసుబ్బరావు, రాజగోపాల శెట్టి, లోకిరెడ్డి తదితర ప్రముఖులు చాల మంది విచ్చేశారు. మైదానము స్త్రీలు, పురుషులచే క్రిక్కిరిసి యుండెను.

అధ్యక్షులవారు సర్ విజయగారిని గూర్చి చాలప్రశంసావాక్యములు చెప్పారు వారి (సర్ విజయ) అధ్యక్షతను క్రిందనే మనకు ఆంధ్ర రాష్ట్రము చేకూరవలెనని మనవిచేశారు.

సర్ విజయ

సర్ విజయగారు గుంటూరు పురజనులకు తమకంత ఘనమైన స్వాగతమిచ్చినందుకు భినందించుచు గుంటూరు పురప్రెండవసారి రప్పించిన శ్రీయుత జి. వి. పున్నయ్యశాస్త్రిగారికి తమ వందనము లర్పించారు. రాజకీయము అటువంటిదని సరిదైన అటతడిన రాజకీయము చాల గొప్ప పేరు తెచ్చునని సెలవిచ్చారు.

రాజకీయసమస్యకు – రాష్ట్రసమస్యకు చాల సంబంధమున్నదని చెప్పారు. స్వరాజ్యసంపాదనలోనే ఆంధ్ర రాష్ట్రము చేకూరవలెనన్నారు. అరవలు తమకు ప్రత్యేక రాష్ట్రము, ప్రత్యేకబడ్జెటు కావలెనని కోరుట మిక్కిలి సంతోషదాయకమని చెప్పారు.

గుంటూరువారు ఆంధ్రోద్యమములో ఎంత తీవ్రముగా పని చేయుచున్నదీ ప్రశంసించుచు, యీ విధముగానే ప్రతి జిల్లా ప్రతి గ్రామము కృషిచేసినచో, రాష్ట్రము సత్వరముగావచ్చునని చెప్పగా, శ్రీ చుండూరి వేంకటరెడ్డిగారు చేయుచున్న సేవనగూర్చియు, దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు 79 వ సంవత్సరములో రాయల సీమలో యే విధముగా ప్రజలకు సహాయము చేయుచున్నారో శ్లాఘనీయముగా చెప్పారు.

చుండూరి రెడ్డిగారి ఉపన్యాసము

శ్రీ చుండూరి వెంకటరెడ్డిగారు ఈ యుద్ధసమయములో తోడిసహోదరులకు యిదే సమయములో శక్తివంచనలేకుండ సహాయము చేయవలెనని కోరారు ఆంధ్రులకు యేకనాయకత్వము సర్ విజయగారి అధ్యక్షతక్రిందనే లభించినదనియు, ఆంధ్రులలో బహునాయకత్వము పటాపంచలైనదనియు, సర్ విజయగారే ఆంధ్ర మహాసభ అధ్యక్షులగానుండి వారికృషిచే ఆంధ్రరాష్ట్రము శీఘ్రముగా పొందవలెనని కోరారు.

దేశభక్తుని కోరిక

శ్రీ దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు ఆంధ్రరాష్ట్రము స్వరాజ్య సంపాదనలో రావలెనేయు, ముఖ్యముగా ఆంధ్రరాష్ట్ర సంపాదనకు ఇంగ్లీషుపత్రిక అవసరమనియు, చుండూరి వెంకటరెడ్డిగారేయీపనినిర్వహించవలెననికోరారు రాయలసీమ కేసరినుడుదూరి తిమ్మప్పశ్రేష్ఠిగారు సర్. విజయగారు ఆంధ్రరాష్ట్ర స్థాపనకు చేయుచున్న మహత్తర సేవను గూర్చియు ఉత్తరసర్కారు సహోదరులు రాయలసీమ క్షేమమునకు సహాయముచేసినందుకు రాయలసీమవారి తరపున తమ కృతజ్ఞతాపూర్వక వందనము లర్పించిరి.

శ్రీ వెలుకువాడ నరసింహముగారు యిక మీదట ఆంధ్రరాష్ట్రము చేకూరిన అన్ని శాఖలు తెలుగులోనే వ్యవహరించవలెనని ముఖ్యముగా ఆంధ్రవిశ్వ విద్యాలయము వారు తెలుగులో పాఠాలు చెప్పవలెనని సూచించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయము భారతదేశములోనున్న 18 భాషలు నేర్చుటకు తగిన వసతికల్పించి తెలుగు వాఙ్మయ సౌందర్యము ఇతరభాషలలో నింపి, ఆ భాషల సౌజన్యమును ఆంధ్రభాషలలో తర్జుమాచేసిన, రాష్ట్రీయ సభ్యత చేకూరునని సెలవిచ్చారు. మరియు ఆంధ్రవిశ్వ విద్యాలయమువారు ఇతర భాషలు నేర్చుకొనుటకును, పాశ్చాత్యభాషను పీఠితో హాజ అభ్యసించిన ఆంధ్రదేశ భావిభాగ్యోదయమునకు చాల శ్రేయస్కరమని జెప్పారు.

అధ్యక్షుల యంతోపన్యాసముతో సభ ముగిసెను.

స్థాయి సంఘ సభ

నిన్న సాయంకాలము సర్. విజయగారు ఏవో విషయములు కొండా వెంకటప్పయ్యగారితో చర్చింపవలసి యుండుటచే శ్రీ పుయ్యూరు కుమారరాజాగారు అధ్యక్షత వహించారు.

(1) రసాయనశాఖ మార్పు విషయములో ఆంధ్రవిశ్వవిద్యాలయము వారితో సంప్రదించుట కొరకును, ప్రజలలో ఆందోళనకలుగచేయుట కొరకు ఉపసంఘ మేర్పాటుచేయబడెను. (1) పి. వి. కృష్ణయ్యచౌదరి, (2) దేశరాజు హనుమంతరావు, (3) టి. జాలయ్య, (4) డి. వి. రామస్వామి, (5) కల్లూరు సుబ్బరావు, (6) డా॥ యం. వి. కృష్ణరావు, (7) కె. లక్ష్మీపతి, (8) జి. వి. పున్నయ్యశాస్త్రి, (9) నడింపల్లి నరసింహారావు, (10) ప్రొఫెసరు వెంకటరంగయ్య తదితరులు.

(2) ఆంధ్ర విశ్వ విద్యాలయమువారు ఇంటరులో తెలుగులోనే పాఠములు చెప్పవలెనని కోరారు.

(3) ఆంధ్రదేశమునందు ఆయుర్వేద విద్యావ్యాప్తికి సంస్కృతముతోపాటు ఆయుర్వేద శాఖను స్థాపించవలెనని జాతీయ కళాశాల బందరు, తిరుపతి సంస్కృత కళాశాల, శ్రీ మహారాజ కళాశాల విజయనగరం దేవస్థానపు పాఠశాల, పొన్నూరును కోరడమైనది.

(4) ఆంధ్రగాయకులు, హరికథ చెప్పువారు తమ నామధేయములు ఆంధ్రమహాసభ రేడియో ఉపసంఘమునకు పంపిన ఆంధ్ర మహాసభవారు రేడియో అధికారులకు అందచేయవలెనని కోరడమైనది.

ప్రభుత్వమువారు రాయలసీమలో వృత్తికల్పించుటకు 'జెజిటబుల్ ఆయిల్' తయారుచేయు సంస్థ స్థాపించవలెనని కోరారు.

విజయాగారికి విందు

నిన్నరాత్రి శ్రీయుత నడింపల్లి నరసింహారావు శ్రీ సర్ విజయాగారికిగొప్పవిందు యిచ్చారు. సుమారు విందుకు 100 మంది హాజరయ్యారు.

రాజమహేంద్రవరంలో సభ

రాజమహేంద్రవరము, ఏప్రిలు 9:

మహారాజకుమార్ సర్ విజయాగారు రాత్రి 11 గంటల బండిలో రాజమహేంద్రవర పట్టణము విచ్చేసిరి. శ్రీ దినుమర్తి సాంబశివరావుగారి మేడమీద బసచేసిరి. నేటిఉదయము 9 గంటలకు శ్రీ లలితగాన పారిశ్రామిక కళాశాలకద్దనుండి విక్రమహాలుకు సర్ విజయాగారిని పూరేగింపుతో జయ జయ ధ్వనులు చెలరేగుచుండ, తీసికొనివెళ్లిరి. లలితగాన పారిశ్రామిక కళాశాలవారు, శ్రీ దేవత రామమోహనరావుగారు శ్రీ దేవనశెట్టి వెంకటరత్నంగారు శ్రీ అరవ ఆదినారాయణమూర్తిగారు, శ్రీ తిటవర్తి సీతారాంశ్రేష్ఠిగారు, తదితర వర్తక ప్రముఖులు బజారునుండి ఉత్సవము పొవుచుండగా ఆపి సర్ విజయాగారిని పుష్పమాలా లంకృతులను జేసిరి.

ఉదయము 9½ గంటలకువిక్రమహాలులో సన్మానసభ ప్రారంభమయ్యెను. శ్రీ విస్సా అప్పారావుపంతులుగారు సభకు అధ్యక్షత వహించిరి. పండితులు వేదాధ్యయనమును గానించిరి. శ్రీ విస్సా అప్పారావుపంతులుగారు సర్ విజయాగారికి స్వాగత మొసంగుచు సర్ విజయాగారు ఆంధ్రదేశమునకు, దక్షిణదేశమునకు చేసిన సేవను కొనియాడిరి.

రాజమహేంద్రవర పౌరులపక్షమున శ్రీ తిటవర్తి వెంచు పున్నయ్యగారును, పుష్కరం ఎంటర్‌టైన్‌మెంటు కమిటీ సభ్యుల పక్షమున శ్రీ తిమ్మరాజు వెంకటశివరావుగారును, కొప్పూరు విద్యాసమితి వారును సర్ విజయాకు స్వాగతపత్రముల నొసంగిరి. శ్రీ చెళ్లపిల్ల వెంకటశాస్త్రిగారు సర్ విజయాగారిని కొనియాడుచు కొన్ని పద్యములను చదివిరి.

ఆంధ్రమహాసభ అఖండగోదావరి పుష్కర ఉపసంఘములవారు సర్ విజయాగారికి తమ నివేదికలను సమర్పించిరి. పారిశ్రామికకాగితపుప్రదర్శనముల ఉపసంఘపు నివేదికను శ్రీ సి. వి. ఆర్. శర్మగారును, ఎంటర్‌టైనుమెంటు కమిటీ నివేదికను శ్రీ తిమ్మరాజు వెంకటశివరావుగారును, విజ్ఞానసభలు-పండితే పరిషత్తుల ఉపసంఘ నివేదికను శ్రీ కౌండ్రేపుల జగన్నాథ గోపాలరావులు ఏ. బి. ఎల్. గారును సర్ విజయాగారికి సమర్పించిరి. శ్రీ పొన్నాపి వెంకటాద్రిగారు ఆయుర్వేద ఉపసంఘము పక్షమున సర్ విజయాగారిని పుష్పమాలాలంకృతులను చేసిరి.



సర్ విజయాగారు తమ కొసంగిన స్వాగతమునకు వందనము లర్పించిరి. ఆంధ్రమహాసభను రాజకీయములతో ముడిపెట్టుచుంటి మని కొంతమంది తమమీద నేరారోపణ చేయుచున్నారనియు, అట్టి నేరారోపణకు కారణమేమియో తెలియదనియు సర్ విజయాగారు నుడివిరి. ఆంధ్రరాష్ట్రసంపాదన రాజకీయసమస్య కాదనియిరి. సంవత్సరమున కొక్కసారి ఎక్కడనో సమావేశమై పూలమాలలతో, సభలతో సంతృప్తిపడిన ఆంధ్రరాష్ట్రము సిద్ధించునాయని ప్రశ్నించిరి. బ్రిటిషుపార్లమెంటు కాని, ఇండియా పార్లమెంటు కాని ఆంధ్రరాష్ట్రమును ఏర్పాటుచేయవలసియున్నదనిరి. గత ఎసంబ్లీ ఎన్నికలలో కాంగ్రెసు పక్షమున అఖండ విజయమును సంపాదించిన ఆంధ్రులకు నేడు ఏల యిట్టి పరికితనమని ప్రశ్నించిరి.

"ఆంధ్రదేశము బాగుపడాలి. ఆంధ్రులు అభివృద్ధిలోనికి రావాలి ఆంధ్రరాష్ట్రము సిద్ధించాలి." అని సర్ విజయాగారు నుడివిరి. ఇందుకొరకై కష్టపడుటకు తమకు శ్రమ యనిపించదనిరి.

"గోదావరిపుష్కరమహోత్సవము 12 సంవత్సరములకొకసారి వచ్చును. ఇది ఆంధ్రుల ఉత్సవము. అందు నిమిత్తమే యీ భారమును ఆంధ్రమహాసభవారు వహించిరి. ఈ ఉత్సవము ఆంధ్రులదే కాదు, భరతఖండములోనున్న అందరి హిందువుల ఉత్సవము అని సర్. విజయాగారు పల్కిరి. పుష్కర ఉత్సవములను జయప్రదముగా జరుపుటకు భారతదేశములోనున్న పెద్దలను తీసికొనివచ్చుటకు ప్రయత్నింపుమని సర్ విజయాగారు తెల్పిరి. పుష్కర ఉత్సవములు జరుగుస్థలమునకు 'విక్రమనగర్' అని నామకరణము చేయుమనిరి. పారిశ్రామికోత్పత్తి వస్తుప్రదర్శనములు జరుగు ప్రదేశమునకు "రెడ్డినగర్" అని నామకరణము చేయుమనిరి. ఆంధ్రదేశమునకు శ్రీ చుండూరి వెంకటరెడ్డిగారు బ్రధానులవారనిరి. అట్టి రెడ్డిగారిపేరట "రెడ్డినగర్" అని పిలుచుట ధర్మమనిరి. నాట్యశాలలు, గానకళా విశారదులు జరుగుమందిరమునకు "విజయమందిరము" అని పేరుపెట్టుదుమని శ్రీ శివరావుగారు తెల్పిరి.

శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు, దువ్వూరి సుబ్బమ్మగారును, పుష్కర ఉత్సవములు జరించియు, ఆంధ్రుల కర్తవ్యమును గురించియు ఉపన్యసించిరి.

ఆంధ్రమహాసభ గోదావరి పుష్కర ఉత్సవ సందర్భమున విచ్చేయు పెద్దలకు రోజుకు చెరువక వందమందికి భోజనములు ఏర్పాటుచేయుటకు శ్రీ కౌండ్రేపుల త్రినాథ జగన్నాథరావు పంతులు జమీందారుగారును, శ్రీ హోలా వీరభద్రయ్య జమీందారుగారును దయతో అంగీకరించిరి. శ్రీ వాడిపేయూజుల వెంకటేశ్వర్లుగారు ఆంధ్రమహాసభ గోదావరి పుష్కర ఉత్సవములలో పాల్గొను ప్రచారకులకును, వాలంటీరులకును బగుపందలు మందికి ఒకరోజున భోజనము ఏర్పాటుచేయుటకు అంగీకరించిరి. తక్కిన 19 రోజులకు ఏర్పాటులు జరుగుచున్నవని శ్రీ చెన్నేటి సత్యనారాయణగారు తెల్పిరి.

శ్రీ బోరగడి వేంకటకృష్ణారావుగారు వందనము లర్పించిన నిమ్మట సభముగిసెను.

వార్తా సంగ్రహం

న్యాయవాద సంఘం

బందరు న్యాయవాదసంఘంవారి సంఘానికి కార్యదర్శిగా శ్రీ విన్నకోట ఉదయ భీమరాజుగారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

తుంగభద్రా ప్రాజెక్టు

పోలవరం ప్రాజెక్టు జయపూర్ హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టులను ప్రారంభించినట్లే తుంగభద్రా ప్రాజెక్టునుగూడ తక్షణమే మదరాసు ప్రభుత్వంవారు మొదలిడవలెనని రాయలసీమకుగూడా సమగ్ర ఆదరణ మాపించాలనీ జల్లా బోర్డు సమావేశంలో తీర్మానించబడింది.

పొగాకు మార్కెటింగ్ కమిటీ ఎన్నికలు

ఈ రోజున గుంటూరు జిల్లా పొగాకు కమిటీ ఎన్నికలు జరిగాయి. శ్రీ కొల్లా వెంకయ్యగారు అధ్యక్షులుగాను, శ్రీ డి. వి. అప్పారావుగారు వైస్ ప్రెసిడెంట్‌గాను ఎన్నుకోబడ్డారు.

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 12:—

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సులోస్తో గిడ్డంగులు) ప్రాంతరకం పెషిలివస్తు డిపో ఆఫీసుపై 72-0-0: 74-0-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాంది 500 పౌనుగలది) 1 కి చెక్కురకం స్థానులేదు ఎక్సుపెల్లర్ పేల్చుటకు వహ 170-0-0 ఇంకాయ నూనె 38 పౌనుగల డబ్బా 1 కి 18-0-9 కొబ్బరికాయలు (పిలోరు రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొరడాచేరి 95-0-0. 105-0-0: అమ్మదగు (పిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాంది 500 పౌనుగలది 1 వ రకం 206-0-0:

చక్కెర: కాన్పూరు 48-3-3. 49-8-3.

బంగారు, వెండి: వరసను 1-కి (దోకదర) 52-4-0: వరసను 1 కి (విల్లరధర) 52-6-0 పెట్టా బంగారు తులం 75-6-0: గోల్డు మోహరు 1 కి 74-12-0: పీపు వెండి తులము 100 కి (రెడి) 136-0-0: తులంవెండి 1 కి 1-6-0.

స్వదేశీ మిల్లునూలు: మదరు మిల్లునూలు 20" నెం. (10పౌ॥లకట్ట) బూడిదెరంగు స్థానులేదు 40 నెం. (5 పౌ॥ కట్ట) బూడిదెరంగు 11-3-0 60 నెం. II (5పౌనులు) బూడిదెరంగు స్థానులేదు 80 నెం (5 పౌనులు) 29-14-0 (కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు ధరలు 20½ కంబోడియా (10 పౌ॥ కట్ట) 14-2-0: 40 నెం కామదేను (10పౌ॥)21-11-0: 60 నెం పయనీరు (5 పౌను) స్థానులేదు 60 నెం యస్. కొబారి (11 వ రకం పౌ॥ 5 కట్ట) స్థానులేదు 60 నెం. అళగప్ప కాప్సిన్ (5 పౌను) 20-12-0 80 నెం పయనీరు (5 పౌనులు) స్థానులేదు 80 నెం యితరరకాలు (5 పౌనులకట్ట 29-0-0: 100 నెం పయనీరు స్థానులేదు. దీనికి యితర రకాలు స్థానులేదు.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, ఏప్రిల్ 11:—

న్యూయార్కు ప్రత్తి: మే 21.11/21.12 జూలై 20.73/20.74: ఆక్టోబరు 20.15: 20.16 డిసెంబరు 19.95/19.95 జనవరి 19.89 / 19.89 మార్చి 19.80 / 19.80 నిల్డింగ్ హోజరు Unreceived

మునెల	(గరిష్టరకర)	21-12
	(కనిష్టరకర)	21-03

మేనెల జాయిడా ధరలు

నీటి ప్రారంభం నెల		21.03
నిన్న	..	20.88
నీటి ముగింపు నెల		21 11
నిన్న	..	20 02

గుంటూరు తెలుగు కీర్తనల పోటీపరీక్ష

కొన్ని సందేహములు

1. "సంప్రదాయమును యేమాత్రము విడువక, అర్థరాహిత్యము గాక భావయుక్తముగా పాడనేర్చుగల గాత్రపాటకులుమాత్రమే పోటీచేయవలసినది" అని ప్రచురించినారుగదా? సంప్రదాయ మేమాత్రమును విడువకచో కొన్ని భాగములయందు అర్థరాహిత్యం కాక తప్పదుకదా? ఈ రెంటిని ఎట్లు సమన్వయించి పరీక్షించెదరు? పోటీలలో ప్రాధాన్యం భావకా? సంగీతమనకా?

2. "అర్థరాహిత్యము కాకుండా" అనగా కీర్తనయొక్క అర్థము శ్రోతలకు బాగుగా తెలియునట్లు పదచ్ఛేదనకలిసి పాడుటయా? అట్లుపాడినచో కీర్తన తాళలయలు తప్పుకావదా? అట్లు తప్పినచో సంప్రదాయవిరుద్ధము కాదా?

3. అర్థగ్రహణ చేతితో తాళం వేయుచూ కీర్తనలను పాడునపుడు, పరీక్షాధికారులు పాటకదు రీతిగో వేయుచు చూపించు తాళమును పరీక్షించెదరా? లేక గానముచేయు కీర్తనయొక్క తాళగతి గమనించెదరా?

ఈ పైని చేర్కొనబడిన ప్రశ్నలకు జవాబు కార్యదర్శిగారు చాటనే పత్రికల ద్వారా ప్రచురించినయెడల ఈ పోటీల విషయం సందేహములున్న ఇంకా కొంత మందిపరీక్షలో పాల్గొనుట కవకాశముండునని నా మనవి.

వింజమూరి శ్రీనివాసచారి

ఆంధ్ర యూనివర్సిటీ-ఆయుర్వేదము

ప్రా॥ జి॥ రంగాచార్యులుగారి కృషిఫలితంగా ఆంధ్ర యూనివర్సిటీవారు ఆయుర్వేదమునందు 'వైద్యప్రవీణ' పరీక్షలు జరుపుటకు నేటికి తీర్మానించినందుకు ప్రశంసించుచున్నాము. మద్రాసు యూనివర్సిటీలవలె మన ఆంధ్ర యూనివర్సిటీకూడా దేశీయవైద్య ప్రాశస్త్యమును ప్రస్తుతరీతిగా నుత్తేజింపుటలో గొప్పతనము కలదు. ఈ చదరకాశమును వైద్యవిద్యార్థులందరు కైకొందురుగాక!

దీని పాఠ్యక్రమము నిర్ణయించుటకు కూడా ప్రా॥ జి॥ రంగాచార్యులుగారితో గల బహుకమిటీ నిర్ణయించుటకు ఆంధ్ర యూనివర్సిటీవారు ప్రయత్నించుచున్నట్లు తెలియుచున్నది.

దీనికి తగిన కళ్ళజోడును ప్రా॥ జి॥ రంగాచార్యులుగారు "రామమోహన ఆయుర్వేద కళాశాల" యందు ప్రచారమగా నిత్తురు.

ఇకపై ఆయుర్వేదకళాశాలలు సదివేతనము ఆ పాఠ్యక్రమముతో పాటించి వైద్యలోకమున కుపకారము చేయుదురుగాక!

దుస్సాహసి దుర్మరణం

మెక్సికో ప్రెసిడెంటును హత్యాప్రయత్న ఫలం

మెక్సికోసిటి, ఏప్రిల్ 11:

మెక్సికో ప్రెసిడెంటును చంపయత్నించిన లోపాస్‌నద్ద నాజీల తాలూకా కాగితములు కొన్నిపడినవనీ, అతనిని పొట్టలో కాల్చి చంపివేయడమైనదనీ అధికారికత్యా నేడు ప్రకటించారు.

పాలగార్చిన విచారణ

మదరాసులో కొన్నిభాగాలందు ఎ. ఆర్. పి. వారు యిటీవలికిపోయి ఎవరింట ఎన్నిపశువులున్నవో ఎన్నిపాలు అవసరమున్నవో తెలిసికొని ఫారాలపై సంతకం చేయించుకొనుచున్నారు. మదరాసు నగరంలో పశువులున్నింటిని పూరు వెలుపలకు పంపించి మంచి పశ్చాత్తులలో పెంచి కృత్రిమపాలు ప్రజలకు అందజేసే ఏర్పాటు తెంతవరకు సాధ్యమనునో తెలుసుకొనుటకీలెక్కలు సైకొనబడు చున్నవని.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే - టెండరు

1. దిగువ తెలిపిన సబ్‌డివిజనులు, శెక్షనులలో పెయింటెనెన్సు కంట్రాక్టులకు సీలుచేసిన విడి టెండర్లు చీఫ్ యింజనీర్ గారిచే తీసికొనబడును.

1. బ్రాడ్ గేజ్

సబ్ డివిజను లేక శెక్షను	నుండి	వరకు
(1) ఆర్కోణం (శెక్షను)	తిరువలంగాడు (చేరి)	పోర్ట్ నెస్టు లైన్ మైలు 44/5-6 మరియు ఆర్కోణం సమీపమున నార్తుపెట్టు పోర్ట్ నెస్టు లైనులమధ్య లూప్ లైనుతో సహా, నార్తు పెట్టులైను మైలు 44/11-12.
(2) ఆర్కోణం (సబ్ డివిజను)	నార్తుపెట్టు లైను మైలు 44/11.12	యర్రగుంట్ల (చేరి)
(3) గుత్తి (సబ్ డివిజన్)	యర్రగుంట్ల (మినహా)	రాయచూర్ (చేరి)

2. మీటర్ గేజి

(4) పాకాల (సబ్ డివిజన్)	ధర్మవరం (మినహా) కాట్పాడి (మినహా)	పాకాల (చేరి) గూడూరు (మినహా)

2. టెండర్లు నిర్ణీతఫారములలో పంపవలెను. సదరు ఫారములు ఒక్కొక్క సబ్ డివిజను లేక శెక్షనుకు ఫారము 1-కి రు 10/-ల చొప్పున చెల్లించి మద్రాసు, బార్కు కొత్త చీఫ్ యింజనీరుగారి ఆఫీసులో తీసికొనవచ్చును. ఈ డబ్బు వాపసు యివ్వబడదు. టెండర్లు 16-5-1944 మంగళవారం మ॥ 12 గం॥కు మించకుండా చీఫ్ ఇంజనీరుగారి ఆఫీసుకు చేరునట్లు పంపుకొనవలెను. నిర్ణీతఫారములో లేని యే టెండరయినను విచారింపబడదు.

3. తక్కువ టెండరుగాని యే టెండరుగాని అంగీకరింపవలసిన బాధ్యత చీఫ్ యింజనీరుగారికి లేదు.

తమిళ సంవత్సరాది అభినందనములు
నూతనసంవత్సరమున మా మిత్రులందరికి మా హృదయ పూర్వక అభినందనము లందజేయుచున్నాము.
కేరళ సోప్ యిన్‌స్టిట్యూట్, కాలికట్.

జహిష్టు నిలిచిపోయి సంతాపపడుచున్న స్త్రీ
"ఆక్టిమన్" బిళ్లలు వాడవలెను.
ఆక్టిమన్ నిరపాయకరమైనది. గుణమిచ్చును. ఏ కారణమువల్ల నిలిచిపోయిన జహిష్టు అయినను, 24 గం॥లలో చక్కబడును. గత 80 యేండ్ల నుండి డాక్టర్లు వాడుచున్నారు.
నోటు:—ఈ బిళ్లలు గర్భిణీ స్త్రీలకు వాడగూడదు. ఇతరులకు ఒకసీసా చాలును
(ఇంగ్లండులో తయారైనది)
ఖరీదు పూర్తి మోతాదు రు. 7-8, సగం మోతాదు రు. 4-8, వి. పి. చార్జీ వేరు.
ఆక్టిమన్-పౌడర్:—దీర్ఘవ్యాధులు, మొండిరోగములకు దివ్యౌషధము. ఖరీదు రు. 10—8—0.
(పోస్టేజి, ప్యాకింగు అదనము) ఆక్టిమన్-పౌడర్ కొరకు:—(మీ పోస్టాఫీసు పేరు కావలెను)
దీర్ఘరోగములనుండి విశేషమగు తీర్చిందిన ప్రత్యేక రోగములకు అద్భుతనివారిణి. శాస్త్రవిరోధములను తెలిసి నంతవరకు ఇదే ఉపయోగించుకొన్న. ఖరీదు రు. 15 (పోస్టేజి, ప్యాకింగు అదనము.)
VERONA TRADING CO., Davar House, Opp., Kitab Mahal 199, Hornby Road, BOMBAY 1.
స్టాకులు దొరకుచోటు: కెజవాడ మెడికల్ స్టోర్స్, కెజవాడ.

శతమూలికాదిలేహ్యము & లోహభస్మకాసిందూరము
సమస్త సుఖవ్యాధులకు రాజౌషధము.
స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును.
ఆంధ్ర దేశమంతటా మా బ్రాంచీలు కలవు.
శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.
శ్రీ భుజంగరాజైద్యశాల,
లక్ష్మీదేవి, తూర్పుగోదావరి.

బి. సి. రాయి లక్ష్మణస్వామిగార్లు

ఆరోగ్యకమిటీ రద్దు విదేశములకు వెళ్లవచ్చును

న్యూఢిల్లీ, ఏప్రిలు 10:—

విదేశములలో ఆరోగ్య సాంఘిక పరిస్థితులను తెలిసికొనుటకుగాను ప్రభుత్వము వారు ఆరోగ్యకమిటీతరపున కొందరినిపంపదలచిరి. ఆసందర్భంలో డా. బి. సి. రాయి డాలక్ష్మణస్వామి మొదలియారు పి. ఎస్. సర్వూగార్ల పేర్లు సూచింపబడుచున్నవి.

నేడు ఈ కమిటీ అధ్యక్షులయిన జోసెఫ్ బోర్‌గారు మాట్లాడుచు మందుల విషయములో ఇప్పటివరకు ప్రపంచములో వచ్చిన పరిణామ పద్ధతి పూర్తిగా తెలియనందువల్ల తమ కమిటీ నివేదిక పూర్వపు విషయములను తెలియజేయు సంపుటముగ మాత్రమే యుండునని తెలిపిరి. వీలు ఉన్నట్లయితే కొందరు రష్యా, అమెరికా, న్యూజిలాండు, బ్రిటన్ మొదలయిన దేశములకు జిల్లా అక్కడ ప్రజా ఆరోగ్య సౌకర్యములు పరిశీలించి వచ్చిన పిమ్మట నని చెప్పిరి. కనీసము ఆరోగ్య కమిటీలో మన్నరు సభ్యులు పైన సూచించిన ఏదో కొన్ని దేశములనైనా చూచి రావడానికి ఏర్పాట్లను గురించి ఆలోచించుచున్నట్లు నాకు తెలియుచున్నది. పైన జెప్పిన వారి పేర్లను ఈ సందర్భంలో అనుకుంటున్నారు.

తోళ్ల ఎగుమతులు

భారతదేశం వైబదేశములకు పంపగల యావత్తు తోళ్లను బ్రిటిషు ప్రభుత్వము కొనివేయదలచినట్లును, అందువిషయమై ఇండియా ప్రభుత్వమునకు బ్రిటిషు ప్రభుత్వమునకు రాయబారము జరుగుచున్నది. ఈ విషయమై యీ విధమైన ఏర్పాట్లు ఇది వరకే అమలులోనున్నవి.

—

కాన్పూరు, ఏప్రిలు 9:

ఒక యువకుడు మెడకాకి గడ్డకప్పుకొని చేతిలో రివాల్వరుతో గూడ నిన్న సాయంకాలం కలెక్టరు గంపలో జనుల గుంపుకు వచ్చి మయ్యెను. మర్నరు ఒక మోటారులో వచ్చి ఒక దుకాణదారుని బెదిరించి డబ్బు యిమ్మన్నాడు. అతడు కేకవేయు సరికి పరిమంది చేరి బయట నున్నవారిని చుట్టి కేసిరి. అతడు కిస్తోను ప్రేల్చెను గాని వారిపోలేకపోయెను. మిగిలిన యిద్దరును కాపులోనే ఉండి అరెస్టయిరి

ప్రపంచ పునరుద్ధరణ

సర్ రాధాకృష్ణను ఉపన్యాసం

బొంబాయి, ఏప్రిలు 10.

ప్రస్తుతము అసూయతో నిండియున్న ప్రపంచాన్ని మార్చి ప్రేమ స్వేచ్ఛల ప్రపంచంగా చేయడం ఎట్లు? అన్న ప్రశ్నకు సమాధానము చెప్పవలసు సర్ ఎస్. రాధాకృష్ణనుగారు శాతాబ్దాగ్రాయేటు స్కూలులో నేడు సాయంకాలం పట్టప్రదానోపన్యాసము వందరు డివిరి. పి. పోలాజు సర్ల త్యాగరాగారు అధ్యక్షత వహించిరి.

మనదేశంలో లక్షలాది ప్రజ పరుపు మీద పడుకోవడంగాని, ఆరోగ్యకరమయిన పర్యాసులలో నివసించడంగాని యేరగరు. వారికి మంచి సరుపాయాలు చేసి పూచీ ప్రభుత్వం వారిపై గలదు పేదరికం, అనారోగ్యం నిరుద్యోగం మనవిధియం ఊరుకోనే రోజులు పోయినాయి.

ఈ ప్రపంచయుద్ధాలపకారకులు ఒకరు కాగ, అనేకం కారణాలుకూడ గలవు. మనమెలాగో మన శత్రువులుగూడ విపరీత పరిస్థితులకు లోబడినవారే వారు దౌర్జన్యాన్ని పరిహరించే వాతావరణంలో పరిపాలించి తీరాలనే స్వభావంతో పెరిగారు శత్రువుపై పరిపాలించాలనే దీక్షయే వారి మతం. అందుకే జాతిసమితి విఫలమై రాజీమార్గాలు చెప్పెను.

"నేను అంతిమ విజయం మనకు కలుగునన్న ఆశతో వున్నాను. కాని మన లోపాలు దారిపెట్టుకొన్నచో శాంతి స్థాపనకు భంగం కలుగును. స్వాతంత్ర్యం అనగా తోడిమానవునకు దోచుకొను స్వాతంత్ర్యం కాదు. విజ్ఞానమనగా యితరులను మోసగించేది కాదు. దురాశక, స్వార్థపరత్వమునకు వ్యక్తులో అయితేనేం, దేశాలో అయితేనేం అవకాశం లేకుండా చేయాలి. ఆధ్యాత్మికత కలిగి, బుద్ధి పూర్తిగ మారిపోతేనేగాని యిది సాధ్యంకాదు. అ. ప్రె.

దేశోద్ధారక వర్ధంతి

బెజవాడ: దేశోద్ధారక నాగేశ్వర రాయవర్ధంతి గవర్నరుపేటలో యస్. ఆర్. ప్రసాదరావుగారి యధ్యక్షతను జరుపబడెను. పంచవురు కీ॥ శే॥ పంతులు గారిని గురించి ప్రసంగించిరి.

సన్మానం

శ్రీనోముల అప్పారావుగారు పార్వతీపురంలో 10 రోజులు భాగవతదశమ స్కంధం పురాణకాలక్షేపం చేశారు. పురవాసులు వారిని ఘనంగా సన్మానించారు.

అఫ్రికాలో వివాహాల చిక్కు

రిజిస్టరు చేయించే పురోహితులు లేరట

హిందూసభ తీర్మానము

పీటరు మారిజుబర్గు, ఏప్రిల్ 10:

హిందూపురోహితులను వివాహాలు జరిపించే ఉద్యోగులుగ చట్టప్రకారం నియమించుటకు తగినంతమంది లేనందున దక్షిణ ఆఫ్రికాలో చాల వివాహాలు రిజిస్టరు కాకుండా ఉండిపోయినవి. అందుచే, పెళ్లాడిమీద కోపంవచ్చి, సంసారమంతేచికాకుకలిగిన యువకులుగూడ, చట్టంలో యీ లోపం వుండబట్టి, తన వివాహం సరయిందికాదని పెళ్లాన్ని విడచి లేచిపోవున్నారు ఇట్లాంటి ప్రమాదం తొలగించడానికి 1913 లో గాంధి-స్మట్సు ఒడంబడికయందు రిజిస్ట్రేషను ఆఫీసరులు నియమించాలని ఒక షరతుకలదు కాని హిందువులలోనే అనేకం తెగలు జాతులుండుటచే అట్టి ఉద్యోగులను నియమించలేకుండెను. ఈ చిక్కును గూర్చిన ఆఫ్రికా హిందూసభయందు విపులముగా చర్చించిరి. హిందువులలో అన్ని తెగలకు చెందిన వారిని వివాహోద్యోగులుగా నియమించాలని కోరుచు, యిదివరకు హిందూ విధుల ప్రకారం జరిగిన వివాహాలన్ని సక్రమించాలని యస్. యల్. సింగుగారు తీర్మానింపకోరిరి. వివాహాలు జరిపించిన పురోహితులకే న్యాయ హక్కులాసంగవలెనని ఎక్కువమంది సభ్యులు కోరిరి.

ఇండియాలోనున్న మతగురువులతో సంప్రదించి వివాహవిధులను గూర్చి తెలుసుకోవాలని సభలో తీర్మానం ప్రతిపాదించగా పురోహితులు ఆక్షేపించిరి. హిందూ విధులు గ్రంథాలలో గలవు, ఇండియాలో హారినికనకోర్కెడం యిక్కడ పండితులకు అమర్యాదయనిరి కాని అది తప్పుకాదు. ఇండియాలో యింకా పెద్ద పండితులుంటారని అధ్యక్షుడు చెప్పిన పిమ్మట తీర్మాన మంగీకరించబడెను ఇండియానుండి సమాచారంరాగానే ఆఫ్రికా పండితుల సభ జరిపి సంప్రదించాలని, హిందూ మత ప్రచారకులను ద. ఆఫ్రికాకు ఆహ్వానించాలని ఏకగ్రీవంగా తీర్మానించబడెను.

హిందూ బిడ్డలకు క్రైస్తవ మతబోధ పాఠశాలలలో చేయరాదని తీర్మానించబడెను.

దాదూగారికి బెదిరింపు

దక్షిణాఫ్రికా భారతీయుల ఆందోళన

జోహాన్స్‌బర్గు, ఏప్రిల్ 10:

ట్రాన్స్‌వాల్ ఇండియను కాంగ్రెసులోని సేవనలిస్టు గ్రూపు నాయకుడగు డాక్టర్ యూసుఫ్ దాదూగారిని నిర్బంధిస్తామని అధికారులు చేసిన బెదరింపును నిరసిస్తూ నేడు గాంధీ మందిరంలో ఒక పెద్ద సభ జరిగింది ఇట్టి చర్య న్యాయ సూత్రాలకు ప్రజాతంత్ర ధోరణికి విరుద్ధమని సభవారు ప్రభుత్వానికి తంతికొట్టారు.

తిరుపతి దేవస్థాన చట్టసవరణ

డా॥ మూంజీ అసమ్మతి

పిటోగా, ఏప్రిలు 9:

డా॥ ఎమ్. ఎస్. మూంజీగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

దేవస్థాన ద్రవ్యమును విద్యకై ఉపయోగింప వీలగుటకుగాను మద్రాసు ప్రభుత్వమువారు తిరుపతి తిరుమల దేవస్థాన చట్టమును సవరింపదలచుచున్నారు. యీ ద్రవ్యమును కేవలము హిందువుల ఉపయోగార్థము వినియోగించుట కెట్టి ఆక్షేపణయు నుండజాలదు. దేవస్థాన ద్రవ్యమును యితరుల ఉపయోగార్థము పెచ్చింపరాదు. విగ్రహారాధన యందు నమ్మకముగల హిందువులనుండి మాత్రమే దేవస్థానమునకు ద్రవ్యము చేకూరుచున్నది ఈ ద్రవ్యమును విగ్రహారాధనయందు నమ్మకము లేనట్టియు, విగ్రహారాధనను ద్వేషించునట్టియు, విగ్రహారాధనను నాశముచేయుట కిదివరలో చేతనైన దంతయు చేసిన మతస్థుల విద్యకై వినియోగింప వీలులేదు కనుక ఈ ఉద్దేశ్యముతో మద్రాసుప్రభుత్వమువారు చట్టమును సవరింపదలచు చెంతమాత్రము న్యాయము కాదు. దేవస్థాన ద్రవ్యముతో హిందువులకు సైనికపాఠశాలను, సైనికకళాశాలను స్థాపింపవలెను. హిందువులకు మతవిద్య బోధించుటకు పాఠశాల నేర్పరుపవలెను. అ. ప్రె.

రవీంద్రుని చిట్టచివరి రైలు ప్రయాణము

స్మారక ఫలకపు ఆవిష్కరణ

శాంతినికేతనము, ఏప్రిలు 9:

రవీంద్రనాథ ఠాగూరుగారు చిట్టచివరి సారిగా ప్రయాణంచేసిన రైలుకెట్టెలో ఒక స్మారకఫలకాన్ని నెలకొల్పి, వారికి యథావిధిగా నివాళిహారతి ఆచార్యులైన డా. అనీంద్రనాథ ఠాగూరుగారు నేడు ఆవిష్కరణ జరిపిరి. రవీంద్రుడు ఈ తుది ప్రయాణం చేసింది 1941 ఏప్రిలు 25 వ తేదీనాడు బోలేపూరునుంచి కలకత్తాకు ఈ ఆవిష్కరణోత్సవం ఆ బోలేపూరు స్టేషనులోనే జరిగింది. ఈ సందర్భంలో అనీంద్రనాథ ఠాగూరుగారు రవీంద్రుని ఆ తుది ప్రయాణం నాటి జ్ఞాపకాలను గుర్తిస్తూ, ఈ ఉత్సవంయొక్క ప్రాముఖ్యాన్ని వివరించిరి. ఆ స్మారకఫలకంలో ఈ చివరి ప్రయాణపు తేదీయు, గీతాంజలిలోని ఈ క్రిందివాక్యములును చెక్కబడియున్నవి.

"చిట్టి చేతులతోనూ, ఆశాపూరితమైన హృదయంతోనూ నేను నా ప్రయాణానికి ఉద్యుక్తమిస్తున్నాను. దారి ప్రయాణదూరమైనదే. కాని, మనస్సులో నాకేమీ దిగులు లేదు"

—

పోలీసులపై కాల్పులు

పాలస్తీనాలో అలజడి

టెల్ అవీవ్, ఏప్రిల్ 10:

నేడుదయం పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంటు ప్రాణాపాయం కొంచెంలో తప్పింది. తుపాకి బారుచేసి ఎవరో అయన పై మూడుసుండు ప్రేల్చారు. నడిబజారులోని పోలీసుస్టేషను వద్దపల జరిగిందీ సంఘటన.

జెరుసలెంలో గస్తీతిరుగే ఇద్దరు పోలీసు జవానులపై కొందరు ముష్కరు రాత్రి తుపాకులు ప్రేల్చారు. అదేసమయంలో ఒక పెద్ద ప్రేలుడు శబ్దం వినిపించింది ఆ తర్వాత గ్రనేడ్ ముక్కలు కొన్ని కనిపించినవి.

జాతీయ వారం

శ్రీ మణిబెన్ అరెస్టు

బార్డోలి, ఏప్రిల్ 11:

జాతీయవార ప్రచార సందర్భంలో, వల్లభాయి పటేలుగారి కుమార్తెలయిన శ్రీ మణిబెన్, ఇభాబెన్‌గార్లను భా. ర. చట్టముక్రింద పరిపురాలో అరెస్టుచేసిరి. (అ. ప్రె)

బొంబాయిలో సభ

బొంబాయి, ఏప్రిల్ 9:

ఆస్తిక సమాజమందిరమునందు జాతీయ వారప్రదర్శనం సందర్భమున వై. జి. కృష్ణమూర్తిగారు రుపన్యసించుచు, గాంధి తత్వము, జీవితంపైగౌరవము, విశ్వాసం, ప్రపంచైక్యదృష్టిపై నాధారపడియున్నదని తెలిపిరి.

ఢిల్లీలో

ఢిల్లీ, ఏప్రిలు 9:

గాంధిమైదానమునందు జాతీయవారం సందర్భమున హఫీజ్ మహమ్మదు ఇబ్రహీంగారు- సం॥ రాష్ట్రము మాజీమంత్రి ఉపన్యసించుచు- రాజకీయపక్షము లన్నియు ఏకమయి జాతీయ కేంద్రప్రభుత్వం స్థాపించాలనిరి బొఖారిగారు అధ్యక్షత వహించిరి. కాంగ్రెసు నాయకులు విడుదల చేయాలనియు- కేంద్రమున జాతీయ ప్రభుత్వం స్థాపించాలనియు- తీర్మానించబడెను.

గోవధను ఆపుటకు సత్యాగ్రహం

కాన్పూరు, ఏప్రిలు 10:

గోవధను ఆపుటకు బాబాఫుల్దాసు అనే అతడు వర్యశాలకు తోలుకుపోబడుచున్న గోవులమందకు అడ్డముగా (హమీదుపూర్ రోడ్డున) పడుకొని సత్యాగ్రహము చేసెను. పోలీసువారు ఇతన్ని అరెస్టు చేసిరి. (అ. ప్రె)

—

"అవసరసంస్థల" పరస్పర సహాయము

కలకత్తా, ఏప్రిల్ 10:

విమానదాడి అనంతరము అవసర సంస్థలు యథావిధిగా సాగుటకుగాను పరస్పర సహాయవిధాన మొకదానిని ఏర్పరచుటకు పారిశ్రామిక సంస్థలు కొన్ని ప్రయత్నించుచున్నవి. ఈ స్కీమువల్ల విమానదాడివల్ల ఈ అవసర సంస్థలకు నష్టము కలిగిన పని ఆగకుండా జరిగిపోవును. అ. ప్రె.

—

సింధు రాష్ట్రంలో భూకంపం

పిటోగా, ఏప్రిలు 10:

నేడుదయం 11 గం. 30 నిముల కపట రెండుసార్లు, స్వల్పంగా భూమి కంపించినది. ఒక్కొక్కసారి భూమి కదలికలు కొన్ని క్షణాలు మాత్రమే సాగింది. ఇంతవరకు, ఆస్తికి నష్టం కలిగినట్లు వార్తలు రాలేదు.

ఒంగోలు పశుప్రదర్శనం

శ్రీ రామమూర్తిగారి ప్రారంభోపన్యాసముందలి మరికొన్ని భాగములు. 10 వ తేదీ పత్రికలో మొదటిభాగం ప్రకటి పబడింది.

యీ యుద్ధకాలపరిస్థితులు ఫలితముగా, గడచిన కాలములోని పుష్కలమైన పశువులను పోషించుటకు తగినంతగా పుష్కలమైన పుత్పాదనా శ్రద్ధలతో ఇతోధికమైన కృషిచేయవలసిన అవసరము ప్రత్యక్షముగా కాన్పించుచున్నది. "వంగోలు జాతి" పశువుల అభివృద్ధికై, ప్రతి సంవత్సరము ఒక నిర్ణీతముగా యిన్ని కోడెలను, యిన్ని ఆవులను తయారుచేయుటట్లు ఒక లక్ష్యము నిర్ణయించుకొని అట్టి లక్ష్యము తప్పక సెరవేరునట్లు కొన్ని సంవత్సరములవరకు ఒకప్లానును ఏర్పాటుచేసుకొని యీ విషయములో పని చేయవలయునని ప్రభుత్వమువారి యుద్దేశము. ఈ వుద్దేశము కొనసాగించుటకై, జానిక పశుపోషకులతోను రైతులతోను సంప్రదించి, "వంగోలు పశువులజాతి" యొక్క అభివృద్ధికివలయు పరిశోధనచేసి వుచితమైన చర్యలు యీ క్రింది మార్గములలో తీసుకొనవలయునని నేను అభిప్రాయపడుచున్నాను.

1. గుంటూరు, నెల్లూరు, కృష్ణాజిల్లాలకు సంబంధించిన యీ "వంగోలు పశువుల జాతి" ఏరియాలో, జనాభాలెక్కలవలె, పశువుల లెక్కలు తయారుచేసి వుంచవలెను. సదరు ఏరియాలో ఆయా స్థలములలోని స్వల్పాధికతలనూ, అదేస్థలములలో "వంగోలు జాతి" పశువుల సంఖ్యకున్నూ తదితర జాతిపశువుల సంఖ్యకున్నూగల నిష్పత్తినీ, తెలియపరచు పటములను తయారుచేయించి ఉంచవలెను.

II ఈ ఏరియాలో "వంగోలుజాతి" కాని ఆబోతులను, ఎంత త్వరితముగా వాటిస్థానే స్వచ్ఛమైన "వంగోలు జాతి" ఆబోతులను మనము తయారుచేయగలమో అంత త్వరితముగా కష్టపడుకొట్టు కార్యక్రమమును నిర్ణయించి అమలులో పెట్టవలయును.

III వంగోలుజాతి పశువులకున్నూ తత్సంబంధజాతి పశువులకున్నూ ప్రభుత్వమువారి అడవులలో మేయుటకు యితర జాతిపశువులకంటె యెక్కువ సదుపాయములు కల్పించుచూ, "వంగోలు జాతి" పశువులకు సదరు ప్రభుత్వపు అడవులలో వీలైతే వుచితముగానో లేక స్వల్పములైన రేట్లతోనూ, మేయువసౌకర్యము కలుగజేయవలెను.

IV. "వంగోలు జాతి పశువులసంఖ్య యెక్కువగాగలిగిన గ్రామములకు ప్రతి సంవత్సరము యథోచితములైన బహుమానము లిచ్చి, సదరు బహుమానద్రవ్యము గ్రామమొత్తమునకు వుపయోగించుపనులపై వెచ్చించునట్లు ఏర్పాటు చేయుచూ, అన్ని గ్రామములకంటె, ఒంగోలు పశువులయొక్క పెద్ద సమూహమును పోషించు గ్రామమునకు ఒక రజతపాత్రియో లేక రజతకలశమో బహుమానమునకు ఏర్పరచవలెను.

పశువుల మేతకు పనికివచ్చు పైరులను వేయుటకున్నూ, దీర్ఘ వృద్ధిచేయుటకున్నూ, రైతులకు తగిన సదుపాయములు కలుగజేయుటయే గాక, సాధ్యమని తోచిన ప్రదేశములలో యీ విషయములో నిర్బంధవిధానము కూడ అమలులో పెట్టవలయును.

"కంగాయము" జాతి ఏరియాలోవలెనే యిచ్చట కూడ, పసుపోషక సంఘము నొకదానిని నెలకొల్పి యీ ఏరియాలో నున్న పసుపోషకుల సందగను అట్టి సంఘములో సభ్యులుగా చేరి పాల్గొనునట్లు ప్రోత్సహించుచూ శ్రేష్ఠములైన పశువులను రిజిస్టరు చేసి, గ్రేడింగు చేసి, మార్కులు వేసి, యిచ్చటి పసుపోషణను శాస్త్రీయమైన పద్ధతిలోనికి తీసుకొనిరావలె.

ఈ సందర్భములో యిక్కడకు వచ్చియున్న పసుపోషకులను, రైతులను వీలైనంతమందిని సమావేశపర్చి వారితోసంప్రదించి నేను పైనచెప్పిన మార్గముల ననుసరిస్తూ "వంగోలుజాతి" పశువుల అభివృద్ధికొరకు కృషిచేయుటకై మద్రాసు స్పెషల్ డెవలప్‌మెంటు ఆఫీసరుగారి సహకారముతో, రాష్ట్రీయ ప్రభుత్వపు లైవ్ స్టాక్ ఆఫీసరుగారు ఒక సమగ్రమైన ప్రణాళికను తయారుచేయుదురు.

సమస్త ప్రపంచ పసుసంపదను సూచించు పటములో, ఒంగోలుకు ప్రాముఖ్యము నొసంగినది ఈ ఒంగోలు గోమాతయే కదా! హిందూ దేశమంతటిలోకి పాడిపంటలకుగాని, పరిశ్రమలకుగాని, వుభయ ప్రయోజకకారియై, సంఘమునకు అఖండ లాభసముపార్జనా సాధనమై శ్రేష్ఠతమమైనది యీ ఒంగోలు పసువుల జాతి అనియూ, ఒక హిందూ దేశములోనే గాక ప్రపంచ మంతటిలో కూడా వున్న వుత్తమ జాతులలో ఒకటిగా నేటిరకము పరిగణింపబడుచున్నదనియు మనము గర్వించవలసియున్నది కావున ఈ వంగోలు గోమాతను కీర్తించుడు! అమెకు మీ కృతజ్ఞతను ప్రకటింపుడు!

బొంబాయి ధరలు

బొంబాయి, ఏప్రిల్ 12:—

సరిత్ర	నిన్నటి ముగింపు	నేటి ముగింపు
పత్తి	439 0	435-4
జాజై	451-4	448-12
పెషైంబరు	458 4	455 12
పెండి హాజరు	137-0	136·14
..పెటిల్మెంటుబడువాడా	134-8	134-2
బంగారు హాజరు	76-3	74 7
..పెటిల్మెంటుబడువాడా	76 2	74 7
పవరము	51-12	51-0

జిన్నా జహిరుద్దీ, సమావేశం

ఈ భిలభారత మోమిన్ సభాధ్యక్షులు జహిరుద్దీన్‌గారు 10 జిన్నాగారిని కలుసుకొని రాజకీయ విషయములగూర్చి ఒక గంట పైగా మాట్లాడిరి. అ. ప్రె.

హోమ్యోపతిక్
గ్లాబ్యూల్సు
భారత్‌హోమ్యోఫార్మశీ
పోస్టుబాక్సు-88. లక్నో

బహిష్టు నివారణమునకుగాను నవే 4, 5 మాత్రములుగా వేసికొనినచో ఎంతటి బలమైన బహిష్టు 24 గంటలలో గుణము కన్పించును. చెరువుదేయు బలీమ్ రు 2-8-0 సంతానలేమికొరకు పర్వతి గ్వాతిమ్ రు. 3-0-0. తాత్కాలికము రు 1-8-0 తపాలాఖర్చులు వేరే

Kaviraj R CHAKRAVORTHY.
Bhoanipoore, Calcutta.
Stockists. Apparao & Co. Esplanade, Madras

TOOLS
"లెస్‌లియే"
పనిముట్ల శ్రేష్ఠతను పెల్లడించు ట్రేడుమార్కు.

శ్రేష్ఠమైనట్టియు, సక్రమముగా తయారు చేయబడినట్టియు పనిముట్టుతో పనిచేయుటకు సంతోషముగా వుండును. కార్మికునకు ఈ విషయము బాగుగా తెలియును. అందుచేతనే కార్మికులు "లెస్‌లియే" పనిముట్లే కావలెనని కోరుచుందురు.

లెస్‌లియేలో వివిధరకములపనిముట్లు ఉన్నవి. వివిధరకముల సుత్తులు, బరమా, చేతి రంపములు, తడితి రంపములు, స్క్రూడ్రైవర్లు, పాలులు, సమ్మెటలు, వివిధరకముల వ్యవసాయపరికరములు గలవు

సక్రమమైన రంపపతోకూడిన శ్రేష్ఠమైన ఉక్కుతో తయారుచేయబడినవి.

LESLIE TOOLS
W. LESLIE & CO. (PUNJAB) LTD.
GRAND TRUNK ROAD, LAHORE,
CLIVE STREET, CALCUTTA, FORT, BOMBAY

లివరజన్
లివరు వ్యాధులన్నిటికి

లివర్జన్ తయారుచేయు విధానము ఏళ్లతరబడి ఓపికతో పరిశోధన, జాగ్రత్తగా శోధనలపై ప్రయోగించుట జరిగిన పిమ్మట లోపరహితముగా చేయబడినది. తరతరాలుగా లివరుకు బలమునిచ్చుటకు శ్రేష్ఠమయినదిగా నిర్ణయించబడిన దేశీయ ఓషధులను, బి. పి. లో లివరుకు ఉత్తేజమును నిచ్చునట్టివియు పిత్తరసమును బయలం చెడలించునట్టివియు అయిన మందులను శాస్త్రీయముగ చేర్చుటవలన అన్ని విధములయిన లివరు జబ్బులను పోగొట్టు ఈ అమోఘ ఔషధము తయారయినది. లివర్జన్ మలబద్ధకమును పోగొట్టును; జీర్ణశక్తిని బాగా వృద్ధిచేయును; లివరుయొక్క ఒత్తిడిని తగ్గించును.

స్టాండర్డ్
ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్, కలకత్తా
SPK. 24 TG.
స్టాండర్డు ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్, డిపో,
114, సైనియప్పనాయక్ వీధి, పి. టి. మద్రాసు.

GLUCONATE-D.
గ్లుకోనేట్ - డి.
విటమిన్ డి కలిగియున్న కాల్షియం

గ్లుకోనేట్ రుచిగల చాకొలెట్ బిళ్లలుగా తయారుచేయబడినవి. కాల్షియం తక్కువగా నున్నప్పుడు వాడవచ్చును. గర్భిణి స్త్రీలకు, పసిపిల్లలకు పాలిచ్చుతల్లులకు, ఎముకపుష్టి ఏర్పడుటకు పిల్లలకు ఉపయోగింపవచ్చును.

ఐ. టి. యల్. ప్రొడక్టు.

గవర్నమెంటు ఇండస్ట్రియల్ అండ్ టెస్టింగు లేబరేటరీ,
మల్లేశ్వరం పోస్టు, — — — బెంగుళూరు.
మదరాసు రాజధానికి ఏజంట్లు
బెస్టు అండ్ కంపెనీ, లిమిటెడ్.
తపాలాపెట్టె నెం. 63, మదరాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G T. Madras

తే — యా — కు — క — థ — నెం. — 6



తేయాకును జల్లెడపట్టుట.

యంత్రదశ

తడియార్చి ఆకులయొక్క సౌరభము నిలుపజేసిన తరువాత తేయాకు జల్లెడ పట్టుటకు సిద్ధముగా నుండును.

తేయాకును జల్లెడ పట్టి తరగతులుగా విభజించుటకు పూర్వము దాని యందుండు కొనలను ఇతర పదార్థములను ఏరివేయబడును. జల్లెడ పట్టు యంత్రముపై చిన్న ఆకులు పెద్దదాని నుండి వేరుపరుచబడును.

వివిధములైన తరగతులు ప్రత్యేకించబడి, వేరు వేరు పెట్టెలో నింపబడి సిద్ధము చేయబడును.

గ్రద్దగా ప్యాకింగు చేయబడి శీఘ్రముగా బట్వాడా చేయుటవలన మీకు చేరునప్పటికి తేయాకు తాజాగా, సౌరభముతో గూడియుండును.

బ్రూక్ బాండ్